LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

జమీన్‌రైతు

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 6 8.2.2002 శుక్రవారం 12 పేజీలు వెలపతి : రూ.3.00లు సంపాదకుడు : నెల్లూరు శ్రీరాములుశెట్టి

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ బుఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

పోలీసు వ్యవస్థపై ప్రజలలో సడలుతున్న నమ్మకం!

సీనియర్ డిజిపి స్థాయిలో రిటైర్ అయిన వి.పి.జి.నాయర్ రాష్ట్ర పోలీసు వ్యవస్థ పని తీరుపై చేసిన విమర్శలు, వ్యాఖ్యలు అసలే అస్తుబిస్తుగా వున్న పోలీసు ప్రతిష్టను గంగలో కలిపి పోయి. పోలీసులు హంతకులుగా మారి పోతున్నారని, నేరస్తులతో చేతులు కల్పుతున్నారని, అధికార తెలుగుదేశం పార్టీ పోలీసు యంత్రాంగాన్ని తన రాజకీయ అవసరాలకోసం తెలుగు సైన్యం వలె మార్చి వేసిందని నాయర్ చేసిన ప్రకటన దేశ వ్యాప్తంగా అలజడి సృష్టించింది. నేరుగా ముఖ్యమంత్రినే ఆయన ఈ బురదలోకి లాగాడు.

ఆయన ప్రస్తావించిన కేసులన్నీ జనం నోళ్లలో నానినవే. పుట్టపర్తిలో నలుగురు సత్యసాయిబాబా భక్తుల హత్య, కృపి బ్యాంక్ ఛేర్మన్ పరారీ, కత్తుల సమ్మయ్య వ్యవహారంలో ఐపిఎస్ అధికారుల పాత్ర వంటి సంఘటనలు ప్రస్తావించారాయన. వీటన్నింటిలో తెలుగుదేశం ప్రభుత్వం నేరస్తుల కొమ్ము కాస్తున్నదని ప్రతిపక్ష నేతలు, పత్రికలు పలుమార్లు ఆరోపణలు చేశాయి. కాని చంద్రబాబుకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేదు ఇంత కాలం. ఇప్పుడు ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి అవే ఆరోపణలు మరింత సోదాహరణంగా వివరించారు. హోం సెక్రటరీగా పని చేసిన అధికారి కాబట్టి, ప్రస్తుత డిజిపి కంటె సీనియర్ కాబట్టి ఆయన చెప్పే మాటలకు విలువ ఇచ్చి తీరాలి. ఉద్యోగంలో వున్నంత కాలం గుట్టుగా వుండి, రిటైర్ అయిన తర్వాత మాట్లాడి ఏమి ప్రయోజనం అన్న వాదన లేక పోలేదు. అయితే మన ప్రభుత్వ నిబంధనల ప్రకారం సర్వీసులో వున్నప్పుడు బహిరంగ ప్రకటనలు చేయడం, ప్రభుత్వ విభాగాలను విమర్శించడం నేరం. అందువల్ల రిటైర్‌మెంట్ తర్వాతే నాయర్ తన అభిప్రాయాలను బయటపెట్టడంలో తప్పు లేదు; వాటికి విలువ తగ్గదు.

విచిత్రం ఏమిటంటే ఆయన పేర్కొన్న ఒక్క సంఘటనకు సంబంధించి కూడా ప్రభుత్వ ప్రతినిధులు వివరణ ఇవ్వలేదు; కాని నాయర్ అసమర్థుడని, చేతకాని వాడని అవహేళన చేస్తూ సాక్షాత్తు హోం మంత్రివర్యులు ఉపన్యాసాలు దంచుతున్నారు. నక్సలైట్ల ఏరివేతలో గుర్రాలు, కుక్కల సహకారం తీసుకోవాలని నాయర్ సూచించాడని, దీనిబట్టి ఆయన ఎంత అవకతవక అధికారో అర్థం చేసుకోవచ్చునని, అందవల్లనే తాను నాయర్‌ను హోం సెక్రటరీ పదవి నుంచి తప్పించమని ముఖ్యమంత్రికి సూచించానని దేవేంద్ర గౌడ్ పెద్ద గొప్పగా చెప్తున్నాడు. నక్సలైట్లు తిరుగాడే అడవులలో; దారి డొంకలు లేని ఆ ప్రాంతాలకు కనీసం మోటార్ సైకిల్ తీసుకవెళ్లడం కూడా వీలుకాక, పోలీసులు మైళ్లకొద్ది దూరం కాలినడకన వెళ్తున్నారు. అయితే తుప్పలు, గుట్టల మాటున కాపు వేసి వుండే నక్సలైట్లు హటాత్తుగా వీరిపైకి విరుచకపడి మట్టుపెడుతున్నారు. కుక్కల తోడు వుంటే ఎంతో దూరంగా వుండే శత్రువును, క్రూర మృగాలను సులభంగా కనిపెట్టవచ్చు; దానివల్ల విలువైన పోలీసుల ప్రాణాలు కాపాడుకోవచ్చు. అస్సాం వంటి ఈశాన్య ప్రాంతాలలో సరిహద్దు భద్రతా దళాలు గుర్రాల మీద ప్రయాణం చేయడం, కుక్కల సహకారం తీసుకోవడం సర్వసాధారణం. నాయర్ చేసిన సూచనలలో అంత అవహేళన చేయదగింది ఏమి వుందో అర్థం కావడం లేదు. అసమర్థత, అవినీతి, ఆశ్రిత పక్షపాతం వంటి అవలక్షణాలు కల్గిన అధికారులను తమ చుట్టు తిప్పుకుని, వారిచేత అడ్డమైన చాకిరి చేయించుకునే అలవాటు గల హోం మంత్రి వంటి రాజకీయ వాదులకు నీతి, నిజాయితీ, స్వతంత్ర పోకడలు కల్గిన నాయర్ వంటి అధికారులు కీలక పదవులలో వుంటే పరమ చికాకు.

ఇప్పుడు సమస్య నాయర్ సూచించిన కుక్కల సహకారం తెలివైన పనా లేక తెలివి తక్కువ తనమా అన్నది కాదు; సత్యసాయిబాబా మందిరంలో జరిగిన హత్యల నుంచి కృపి బ్యాంక్ ఛేర్మన్ పరారీ వరకు జరిగిన సంఘటనలలో పోలీసు పాత్ర ఏమిటి అన్నది మాత్రమే. ఈ సంఘటనల గురించి పత్రికలలో ఎన్ని వార్తలు వ్రాసినా, ప్రతిపక్షాలు ఎన్ని ప్రకటనలు చేసినా, అసెంబ్లీలో ఎంతరచ్చ జరిగినా ప్రభుత్వం మొండిగా వుండి పోతున్నది. వీటికి బాధ్యులైన ఒక్క అధికారి మీద చర్య తీసుకోవడానికి కాని, కనీసపాటి విచారణ జరపడానికి కాని ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీని అర్థం ఈ సంఘటనలలో పోలీసుల ప్రవర్తన సక్రమం కాదన్న నిజం మాత్రమే.

నాయర్ ప్రకటన రేపిన ప్రకంపనలు తొలగక ముందే మహబూబ్‌నగర్ జిల్లా కొత్తూరు గ్రామంలో ఒక పోలీసు సబ్‌ఇన్స్‌పెక్టర్ ఒక స్టీల్ పరిశ్రమ వున్నతాధికారిని గొడ్డును బాదినట్లు బాదడమే కాకుండా, గుడ్డలు విప్పి వీధులలో వూరేగింపు చేసిన దుర్మార్గం బయటకు వచ్చింది. పోలీసు స్టేషన్ నిర్మాణం చేసే కాంట్రాక్టర్‌కు ఉచితంగా స్టీల్ ఇవ్వమని తాను చేసిన హుకుం పాటించనందుకు ఇంత క్రూరమైన శిక్ష

తొరవ 7వ పేజీలో

రిటైర్డ్ డి.జి.పి. నాయర్ వెల్లడించిన నిజాలు రాష్ట్ర పోలీసు యంత్రాంగంలోని కుళ్లును జనం కళ్లముందు విడమరిచి చెప్పాయి!

మైసూరా తప్పిదం సర్దుకోకుంటే కాంగ్రెస్‌లో ముసలం తప్పదు!

సిఎల్పీ కార్యదర్శి డాక్టర్ మైసూరా రెడ్డిని పదవి నుంచి తొలగిస్తూ తాము తీసుకున్న నిర్ణయానికి అధిష్టానం దగ్గర ఆమోద ముద్ర వేయించుకోవడానికి పిసిసి నేత సత్యనారాయణరావు, సిఎల్పీ నాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి చాలా కష్టపడవల్సి వస్తుంది. మైసూరాతో తమకు గల వ్యక్తిగత కక్ష తీర్చుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు వీరిద్దరు. అయితే ఒకటికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెల్చి సుదీర్ఘ కాలం మంత్రిత్వాలు నెరపిన నాయకుడి విషయంలో ఇంత హడావుడి నిర్ణయం తీసుకోవడం అధిష్టానానికి రుచించడం లేదు. పార్టీ నాయకులపై బహిరంగ విమర్శలు చేశాడన్న నేరం తప్ప మరేదీ చూపించ లేకపోతున్నారు వారు. కాంగ్రెస్ పార్టీలో అది నిత్య కార్యక్రమం. సాక్షాత్తు సత్య నారాయణ రావు గారే చాలా తరచుగా పార్టీ సంఘటనలు పత్రికల వారితో పంచుకుంటూ వుంటారు. గ్రామ సర్పంచ్ నుంచి, రాష్ట్ర స్థాయి నేతల వరకు కాంగ్రెస్‌లో అదొక సాంప్రదాయం. ఈ దృష్టితో చూసినప్పుడు మైసూరారెడ్డి చేసింది పెద్ద తప్పిమో కాదు. పైగా ఆయన నేరుగా ఏ పత్రికకు ప్రకటనలు ఇవ్వలేదు. సోనియాగాంధీకి సమర్పించిన రాజకీయ నివేదిక పోటిడి పత్రికలకు అందింది - అంతే. అందువల్ల నేరుగా అది ఆయన తప్పుగా చెప్పడం కుదరదు.

ఇక వెనక్కు వచ్చే దశ దాటి పోయింది; తప్పు అయినా, ఒప్పు అయినా తాము చేసిన నిర్ణయం అమలయ్యేటట్లు చూసుకోవడం ఈ ఇద్దరు నేతలకు చాలా అవసరం. అధిష్టానం పొరపాటున మైసూరాను సమర్థిస్తు ఏదైనా ప్రకటన చేస్తే పరువు పోతుంది. సిఎల్పీ, పిసిసిల నిర్వహణలో ఎదురు దెబ్బలు తగులుతాయి. అందువల్ల ఏమైనా అధిష్టానాన్ని ఒప్పించడానికి రాజశేఖరరెడ్డిని ఢిల్లీకి పంపాడు సత్యనారాయణరావు. అక్కడ సోనియా గాంధీ ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో బిజీగా వుండింది. అంబికా సోని దర్శనం మాత్రమే దొరికింది.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని తతిమా

తొరవ 7వ పేజీలో

తనకు ముఖం చెల్లక అధిష్టానాన్ని ఒప్పించడానికి వై.ఎస్.ను పంపాడు పిసిసి పెద్ద; తతిమా నేతలందరూ ఏమి జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు

అమెరికాకు పోకముందు ఆర్థికమాంద్యం సంగతి తెలియదా?

ముఖ్యమంత్రి అమెరికా పర్యటన పరా మామూలుగానే నిరుపయోగమై పోయింది. సంవత్సరానికి ఒకసారి ఆయన ఆమెరికా, జపాన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలకు ఆర్భాటంగా ప్రయాణం కట్టడం; వెళ్లే ముందు తన పర్యటన వల్ల రాష్ట్రానికి పారిశ్రామికుల పెట్టుబడులు వరద వలె తరలి వస్తాయని ఉత్తరకుమార ప్రగల్భాలు పలకడం, తిరిగి వచ్చిన తర్వాత నేను అటు వెళ్లి ఇటు తిరిగి రాగానే పెట్టుబడులు వచ్చేస్తాయా - దానికి కొంత సమయం పడుతుంది అని తెలబలకడం మామూలు. గత ఏడేళ్లలో కనీసం ఏడుసార్లు ఇదే రీతిలో మాట్లాడాడు ఆయన. ఇప్పుడు కూడా అంతే. అప్పటికి ఇప్పటికి మార్పు అల్లా - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ జపం మాని బయోటెక్నాలజీ జపం పలవరించడం మాత్రమే. ప్రపంచమంతా ఆర్థిక మాంద్యం ప్రబలంగా వున్నందువల్ల అమెరికా పర్యటనలో పారిశ్రామిక వేత్తలెవరూ ఇప్పటికిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రాలేదని ఈనాడు దిన పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారాయన; ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యం కోరలలో చిక్కుకున్నా దన్న వార్త అమెరికాకు వెళ్లిన తర్వాత కాని తెలియలేదా ముఖ్యమంత్రికి.

విదేశీ పర్యటనల పేరుతో ఏటా పదికోట్లు దుబారాచేస్తున్న ముఖ్యమంత్రి

ప్రభుత్వ నేతల విదేశీ పర్యటనల ఖర్చు మొత్తం ప్రజలే భరించాలి.

తొరవ 7వ పేజీలో

కస్తూరిదేవి కమిటీ కుత్సితం కనకమ్మ కీర్తికి మచ్చకాబోదు!



వెంకటేశ్వరపురంలోని మునిసిపల్ స్కూలులో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి

విగ్రహం స్థాపనకు నిరాకరణ తెలిపి తమ సంకుచిత మానసాల నిజరూపం బయటపెట్టుకున్నారు కమిటీ పెద్దలు!

తమ స్కూల్ వాతావరణంలో స్వర్గీయ పొణకా కనకమ్మ విగ్రహ స్థాపనకు నిరాకరించింది కస్తూరిదేవి విద్యాలయ కమిటీ. కారణం ఏదీ చెప్పినట్లు లేదు; మా బడిలోపల విగ్రహాలు వద్దు అనుకున్నాము. గతంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి విగ్రహం పెట్టాలని కొందరు అడిగినా మేము ఒప్పుకోలేదు; ఇప్పుడు ఈ విగ్రహానికి సైతం అనుమతి ఇవ్వకూడదని కమిటీ తీర్మానించింది అని తెలిపారు సెక్రటరీ జె.వి.రెడ్డి.

పొణకా కనకమ్మ కస్తూరిదేవి విద్యాలయం స్థాపకురాలు; స్థాపించడం అంటే - ప్రభుత్వం దగ్గర స్థలం, జన్మభూమి వంటి పథకాలలో నిధులు తీసుకుని పది రూకల విలాశం ఇచ్చి, ఆ తర్వాత నిర్మాణం కాంట్రాక్ట్ తామే జరిపించడం ద్వారా ఆ విలాశం మొత్తం జమ చేసుకునే ఈనాటి తెలివైన వదాన్యులు జరిపే స్థాపన కాదిది. జమీన్‌దారీ స్థాయిలో జీవితం గడిపి, జమీందారీ వ్యతిరేక పోరాటంలో సర్వస్వం పోగొట్టుకుని, శేషం మిగిలిన స్వంత ఆస్తినంతటిని తెగనమ్మి, సేవా భావంతో, స్వార్థ రహితంగా కనకమ్మగారు ఈ స్కూల్ స్థాపించారు.

ఆమె త్యాగశీలత ఎంత గొప్పది అంటే - సంస్థలోని ప్రతి ఇటుకరాయి తన స్వంతం అయినా సంస్థను తన పరం చేసుకోవాలన్న ఆలోచన చేయక పోవడమే కాదు; కనీసం తన పేరు పెట్టుకోవాలన్న కోరిక కూడా చూపని ఆదర్శనీయురాలు ఆమె. అంతటి త్యాగశీలి స్మారకంగా, ఆమె స్థాపించిన సంస్థ ఆవరణంలో ఆమె విగ్రహం పెట్టడానికి కమిటీకి అభ్యంతరం ఎందుకో మాకు అర్థం కావడం లేదు. గోపాలరెడ్డికి, కనకమ్మగారికి పోలిక తేవడం కూడా అనవసరం. గోపాలరెడ్డి గారు చాలా కాలం స్కూల్ కమిటీ నేతృత్వం వహించారే తప్ప; స్కూల్ స్థాపనలో, నిర్వహణలో ఆయన ప్రమేయం ఏదీ లేదు. అయినప్పటికీ ఆయన పేరుతో స్కూల్ లోపల ఒక కాలేజీ ప్రారంభించింది ప్రస్తుత కమిటీ. ఆయనకు ఆ స్మారక గౌరవం ఇవ్వడంలో తప్పు లేదు కాని, అసలు స్థాపకురాలును విస్మరించడమే విచారం కల్గిస్తున్నది.

తాము నిర్వహించే సంస్థ చారిత్రక ప్రాధాన్యత, ఆ ఆవరణంలోని ప్రతి అణువులో తొణికిసలాడే అపురూపమైన త్యాగనిరతి ఆస్వాదించగల్గే మనో వికాసం కల్గినవారు కమిటీ సభ్యులైతే ప్రబుద్ధులు వీరు. వీరిలో ఏ ఒక్కరికీ స్కూల్ నిర్మాణంలో పాలుపంచుకున్న కుటుంబాలతో సంబంధం లేదు; సంస్థ ఆశయాలు, ఆదర్శాలతో అనుబంధం లేదు. ధన సంపాదనతో వచ్చిన సామాజిక పలుకుబడిని ఆసరాగా తీసుకుని మరింత సంపాదించుకోవడానికి దీన్ని ఒక మార్గంగా ఎంచుకున్నారు - అంతే! అందువల్లే పాతికేళ్ల పాటు కొన్ని ప్రజా సంఘాలు కాపాడిన సినిమా హాళ్ల స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా కొత్త

కొరవ 7వ పేజీలో

ఎమ్మెల్యేలపై దాడితో అసమ్మతి చిచ్చు కార్చిచ్చు కాబోతుంది!

అసమ్మతి ఎమ్మెల్యేల మీద దాడి జరపబోయాడన్న ఆరోపణపై బోగోలు మండల తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు మధుబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా తెలుగు దేశం రాజకీయాలలో కలకలం రేపుతున్నది ఈ సంఘటన.

కావలి రాజకీయ భీష్ముడు గొట్టిపాటి కొండపనాయుడు సంతాప సభకు అసమ్మతి ఎమ్మెల్యేలు ఆదాల ప్రభాకరరెడ్డి, విజయరామిరెడ్డి, వంటేరు వేణుగోపాలరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. సభ తర్వాత ఎమ్మెల్యేల త్రయం కావలిఆర్‌అండ్‌బి అతిథి గృహంలో సేద తీరుతుండినదట. మధుబాబు కూడా ఆ సంతాప సభకు వచ్చాడట. అతడికి, మాజీ మంత్రి ఆదాల ప్రభాకరరెడ్డికి మధ్య ఇటీవల సంబంధాలు సరిగాలేవు. దానితో ఇటీవల అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కొత్త మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పంచన చేరి వున్నాడు మధుబాబు ఇప్పుడు.

తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు నిరసన తెల్పడానికి ఈ సందర్భాన్ని ఎంచుకున్నాడు అతగాడు; మొదట సభ దగ్గర అలజడి సృష్టించ బోయాడట; కొన్ని సంతాప బ్యానర్లు చించిపారేశాడు కూడా; అయితే అతడిని పట్టించుకోకుండా సభ జరిపించారు. దానితో నేరుగా ఎమ్మెల్యేలు విడిది దిగిన అతిథి గృహానికి మండీ మార్బలంతో వెళ్లారు. అక్కడ గుమి కూడి వుండిన వంటేరు వేణుగోపాలరెడ్డి అనుచరులు వీరిని అడ్డుకున్నారు. పెద్ద ఘర్షణ జరిగింది. ఉదయగిరి ఎమ్మెల్యే విజయరామిరెడ్డి, మధుబాబును గదిలోకి పిల్చి సర్ది చెప్పబోయాడట. కాని ఆవేశంతో వుండిన ఆయన విన్పించుకోలేదు. ఈలోగా పోలీసు వచ్చి మధుబాబు అనుచర బృందాన్ని చెదరగొట్టింది. అయితే ఎమ్మెల్యేలు ముగ్గురు ఈ సంఘటనను తీవ్రంగా తీసుకుని, మధుబాబు తమపై దాడి జరపబోయాడని ఫిర్యాదు చేశారు. దానితో అతడిని అరెస్ట్ చేయకతప్పలేదు పోలీసుకు.

అయితే మధుబాబు వాదన వేరే రకంగా వుంది; నేను అల్లరి చేశానన్నది నిజం కాదు; నన్ను పార్టీ పదవి నుంచి ఎందుకు తీసివేశారో అడగడానికి మాత్రమే నేను అక్కడకు వెళ్లాను; ఎమ్మెల్యేలే నా చొక్కా చించి పారేసి, దౌర్జన్యం చేశారు అని ఆరోపిస్తున్నాడు మధుబాబు.

కొత్త మంత్రి చంద్రమోహన్‌రెడ్డితో తాను సంబంధాలు పెట్టుకున్నందు వల్లే తనను రాచి రంపాన పెడుతున్నారన్నది అతడి ఆగం.

అసమ్మతీయులు కూడా నేరుగా మంత్రిపైన బాణాలు ఎక్కుపెడుతున్నారు. మధువంటి రౌడీలను తమ మీదకు తోలుతున్నాడని, మంత్రి.

ఆదాలతో అసలే అస్తుబిస్తుగా వున్న తన సంబంధాలు కావలి సంఘటనతో మరింత ముదరకుండా జాగ్రత్త పడుతున్నాడు మంత్రి చంద్రమోహన్ రెడ్డి; కాని పొరికిన రాయి ఎంత గట్టిగా విసిరితే మంత్రికి మూర్ఛ వస్తుందో చూడాలని తహతహ లాడుతున్నారు అసమ్మతీయులు!


ఎమ్మా కల్సి ఈ నాటకం ఆడిస్తున్నారని వీరి రచ్చ. మంత్రి మాత్రం ఇదంతా తనకేమీ తెలియదని, మధుబాబును తాను రెచ్చగొట్టాననడం అసత్య ఆరోపణ అని, తనకు అటువంటి అలవాట్లే లేవని అమాయకంగా చెప్తున్నాడు. ఎమ్మా రాజేశ్వరమ్మ గారు కూడా ఇదే ధోరణిలో నినెరుగ... నినెరుగ అని వాపోతున్నారు.

మధుబాబు సాదా సీదా కార్యకర్త; అతడిని నేతగా పెంచింది ఆదాల ప్రభాకరరెడ్డి గారే. మొన్న జిప ఎన్నికలలో మధుబాబు జువ్వల దిన్నె ఎమ్మార్వో స్థానానికి పోటీ చేసి ఓడిపోయాడు. ఇంత సాధారణ కార్యకర్త ఇందరు ఎమ్మెల్యేల మీదకు దాడికి వెళ్లడం విచిత్రంగా కన్పడుతున్నది. బరితెగించిన తనం ఇది. అతడు సృష్టించిన ఈ ఆగం ఇప్పుడు జిల్లా స్థాయిలో పెద్ద రాజకీయ సంచలనానికి దారి తీస్తున్నది. చంద్ర మోహన్‌రెడ్డిని నమ్ముకుని తొందర పడ్డాడు మధుబాబు; కాని పోలీసు లాకప్‌లో వున్న మధుబాబును విడిపించడానికి ఒక ఫోన్ కొట్టే పరిస్థితి కూడా లేదు మంత్రికి. ఆ పని మంత్రి చేస్తే వెంటనే ముఖ్యమంత్రి వద్దకు ఫిర్యాదు పత్రం తీసుక వెళ్లడానికి ఎదురు చూస్తున్నారు అసమ్మతి ఎమ్మెల్యేలు. ఆ చికాకు ఎందుకనే కాబోలు - మధుబాబుతో తనకు సంబంధమే లేదు అని ప్రకటించేశాడు మంత్రి.

జిల్లా రాజకీయాలలో వర్గాలు ఏర్పడడం, ఎమ్మెల్యేల స్థాయిలో ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు కురిపించడం కొత్తేమీ కాదు; కాని ఎమ్మెల్యేల మీద దాడుల వంటి సంఘటనలు జరగడం మాత్రం ఇదే ప్రథమం. జరిగింది చిన్న సంఘటన అయినా దాన్ని పెద్దది చేసి చూపిస్తున్నారని మంత్రి వర్గీయుల వాదన; కాని అసలు అటువంటి సంఘటన సృష్టించడమే తప్పు అన్న నిజం వారికి అర్థం కావడం లేదు. ఎమ్మెల్యేలు కూడా దీన్ని రాద్ధాంతం చేస్తున్నారన్పిస్తున్నది.

ఆహ్వానము

శ్రీ వర్ధమాన సమాజము :: నెల్లూరు



జననం 18.2.1902 మరణం 2.2.1992

సాహిత్య సౌజన్యమూర్తులు, వదాన్యులు
కవిపండిత పోషకులు, కృషి పండితులు

కీ.శే. వై.బి. రెడ్డి గారి

శతజయంతి సభ నెల్లూరు టౌన్‌హాలులో 18.2.2002
తేది సోమవారం సాయంత్రం 6.30 గంటలకు
శ్రీ పి.వి. రమణారెడ్డి గారి అధ్యక్షతన జరుగుతుంది.
ఈ సభలో డా.కె. జ్యోతిర్మయి,
ఎమ్మెల్యే శ్రీ ఆనం వివేకానందరెడ్డి, శ్రీ జె.కె రెడ్డి,
శ్రీ జె.వి. రెడ్డి, శ్రీ మద్దాలి మల్లికార్జున రావు,
శ్రీ డి.వి. రమణయ్య, డాక్టర్ డి. సుమతి నరేంద్ర గార్లు
కీ.శే. వై.బి. రెడ్డి గారి సాహిత్య వ్యక్తిత్వ, సౌజన్యముల
గురించి ప్రసంగిస్తారు.
కవిపండితులకు సత్కారం జరుగును.
అందరూ విచ్చేసి సభను జయప్రదం చేయవ్రార్థన.

ఇండియా, పాకిస్తాన్‌ల దొంగాట!

భారత్, పాకిస్తాన్ దౌత్య సంబంధాలలో ఏర్పడిన ప్రతిష్టంభన, ఉభయ దేశాల సరిహద్దులలో తిష్టవేసిన సైనిక ఉద్రిక్తత సుదీర్ఘ కాలం కొనసాగడం ఆందోళన కల్గించే పరిణామం. గత మూడు నెలలుగా రెండు దేశాల నేతలు కయ్యానికి కాలు దువ్వుతున్నారు. అఫ్గనిస్తాన్ సమరంతో మొదలైన చిచ్చు మొన్న డిశంబర్ 13తేది పార్లమెంట్‌పై ఉగ్రవాదుల ఘాతుకంతో పరాకాష్టకు చేరుకున్నది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఇండియా స్థానంలో ఏ దేశం వుండినా తాడో పేడో తేల్చుకోవడానికి సిద్ధపడడం సహజం. ఆ ఆవేశంతోనే ప్రధాని వాజ్‌పాయి సరిహద్దులలో సైన్యం మొహరింపు నిర్ణయం తీసుకు న్నాడు.

అయితే ఆ ఆవేశం తగ్గిన తర్వాత కూడా అదే స్థాయిలో ఉద్రిక్తతలు కొనసాగించడానికి ప్రయత్నించడం మాత్రం ఆయన చేస్తున్న పెద్ద తప్పు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసే పరిస్థితులు లేవన్నది జగమెరిగిన సత్యం. ఎప్పుడు తల్చుకుంటే అప్పుడు ఇరుగు పొరుగు దేశాల మీదకు దండెత్తి పోవడానికి మనది అమెరికా వంటి అగ్ర రాజ్యం కాదు, ఇరాక్ వంటి దుందుడుకుతత్వం కాదు. యుద్ధం వంటి నిర్ణయాలలో మనకు కొన్ని పరిమితులు వున్నాయి. అంతర్జాతీయ నేతల సమ్మతి లేకుండా స్వతంత్రించి నిర్ణయం తీసుకుని, అమలు జరిపే ఆర్థిక, ఆయుధ, రాజకీయ సంపత్తి మన వద్ద లేదన్నది ఎవరూ కాదనలేని కఠోర సత్యం. రష్యా పతనం తర్వాత ఈ పరిమితులు బాగా పెరిగి పోయాయి; ఆఫ్గనిస్తాన్ సంక్షోభం తర్వాత మరీ ఇరుకున పడిపోయాం మనం. ఇప్పుడు పాకిస్తాన్ భూభాగంలో అమెరికా సైన్యం వుంది; జకోబాబాద్‌లో వారు ఏకంగా ఒక ఎయిర్‌కండీషన్డ్ బారెక్స్ నిర్మాణం చేసి, తమ కమాండోలకు నివాసం కల్పించారు. ఈ స్థావరం వల్ల ఇండియా, పాకిస్తాన్‌తో పాటు పలు మధ్య ఆసియా దేశాలు అమెరికా ఉచ్చులో చిక్కుక పోయాయి. అమెరికా సమ్మతి లేకుండా ఈ దేశాలు ఏవి యుద్ధం జరపలేవు. మనకు ఎంత పెద్ద సైనిక బలగం వున్నా నిష్ఠయో జనమే. భారత సైన్యం ఒక వేళ తొందరపడి పాకిస్తాన్ సరిహద్దులు దాటితే - శాంతి కాపాడే మిషతో వెనువెంటనే అమెరికన్ యుద్ధ విమానాలు, కమాండోలు రంగంలోకి దిగుతారు. ఒకేసారి పాకిస్తాన్‌తోనూ, అమెరికన్ సైన్యంతోనూ, సమరం చేసే దుస్సాహసం మనం ఎప్పటికీ తలపెట్టలేము. పాకిస్తాన్ మనపై దురాక్రమణ తలంపు చేసినా ఇదే పరిస్థితి.

ఈ నిజం కేంద్ర ప్రభుత్వం లోని ప్రతి నేతకు క్షుణ్ణంగా తెల్సు. కాని అది పెద్ద సమస్య కానట్లు నటిస్తూ ప్రతి రోజు పాకిస్తాన్ను రెచ్చగొట్టి ప్రగటనలు చేస్తున్నారు. పాక్ నియంత ముషారఫ్ మాత్రం మహా బుద్ధిమంతుడి వలే భారత దేశంతో చర్చకు సిద్ధమని పదే పదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ స్థాయిలోనైనా ఇండియాతో కల్సి మాట్లాడడానికి నేను రెడీ అని ముషారఫ్ చెప్తున్న మాటలు పాశ్చాత్య దేశాల వారికి కమ్మగా విన్పిస్తున్నాయి. పాపం ఆయన మాట్లాడకుండాం రండి అని పిలుస్తుంటే యుద్ధం అని ప్రేలాపనలు చేయడం తప్పు అని మనకు బుద్ధి చెప్పడానికి చూస్తున్నారు అమెరికన్ నేతలు. వారి ఆంతరంగిక మంత్రి పావెల్ ఢిల్లీ వచ్చి చేసి వెళ్లింది అదే.

ముషారఫ్‌కు తన పరిమితులు తెల్సు; యుద్ధం ఎట్టి పరిస్థితులలోనూ జరగదనే నమ్మకం ఆయనది; అట్లని భారత దేశంతో రాజీ పడితే తన ప్రజలలో వ్యతిరేకత వస్తుంది; ఇప్పటికే ఆఫ్గనిస్తాన్ నిర్ణయాలు మతఛాందస వాదుల అయిష్టతకు దారి తీసివు న్నాయి. ఉగ్రవాదం అణిచివేత తప్పదని అమెరికన్ నేతలు చేస్తున్న వొత్తిడి తట్టుకోవడం ఆయనకు సాధ్యం కావడం లేదు. వారిని తృప్తి పర్చడానికి లష్కర్-ఇ- తోయిబా, జైష్ ఎ మహమ్మద్ వంటి సంస్థలను నిషేధించినట్లు నాటకం ఆడుతున్నారు. ముషారఫ్ తల్చుకుంటే ఇటువంటి ఉగ్రవాద సంస్థలను మట్టుపెట్టడం చిటికెలో పని; కాని దానికి ఆయన దేశంలోని ప్రజల మద్దతు లేదు; వారి దృష్టిలో ఈ తీవ్రవాదులు స్వాతంత్ర్య పోరాట యోధులు; భారత ఏర సుంచి కాశ్మీర్ విముక్తి కోసం ప్రాణం లెక్కచేయకుండా పోరాడుతున్న వీరులు. అమెరికా చెప్పింది కదా అని వీరిపై కత్తి ఝుళిపిస్తే తన జనం తనను భూస్థాపితం చేస్తారు; అమెరికా మాట కాదంటే అంతర్జాతీయంగా కొన్ని సమస్యలు వస్తాయి. అందువల్లనే ముషారఫ్ చర్చల డొంగాట ఆడుతున్నారు. చర్చలు జరపాలంటే ఒకరి మీద ఒకరికి నమ్మకం వుండాలి. కరాచీలో కూర్చొని, బొంబాయిలో రక్తపు ఏర్లు పారిస్తున్న దావూద్ ఇబ్రహీం వంటి క్రిమినల్స్‌కు ఆశ్రయం ఇచ్చే పాలకులపై ఇండియాకు నమ్మకం ఎట్లా కల్గుతుంది. తాము కోరిన 20మంది కిరాతకులను తమకు అప్పగిస్తే చర్చలకు తాము సిద్ధమని మన నేతల వాదన; మీరు కోరిన పేరు కలవారు మా దేశంలో లేనే లేరని ముషారఫ్ ప్రకటన. ప్రతిరోజు ఈ మాటల డొంగాట నడుస్తూనే వుంది.

మన ప్రధాని తక్షణ సమస్య ఉత్తరప్రదేశ్, పంజాబ్ ఎన్నికలు; సరిహద్దులలో ఉద్రిక్తతలు వుంటే ఈ రెండు రాష్ట్రాలలో ప్రభుత్వ పార్టీకి రాజకీయ లబ్ధి కల్గుతుంది; ఆ స్వార్థంతో ఆయన సైన్యం మోహరింపును కొనసాగిస్తున్నారు. దేశ రక్షణ వంటి కీలకమైన విషయాన్ని, సైన్యాన్ని ఇంత పచ్చిగా రాజకీయ స్వప్రయోజనం కోసం వాడుకో చూసిన నీత మన చరిత్రలో ఎపరూ లేరు. సరిహద్దులలో సైన్యం మోహరింపు వల్ల రోజుకు వంద కోట్ల రూపాయల పరకు భర్చు అవుతున్నది ప్రభుత్వానికి; కొన్ని వేల కిలోమీటర్ల మేర సరిహద్దులలోని రైతులు, సాధారణ ప్రజలు అనవసర కష్ట నష్టాలకు గురౌతున్నారు. వ్యవసాయ కార్యక్రమాలు స్తంభించి పోయాయి; గ్రామాలు ఖాళీ చేసి శరణార్థుల శిబిరాలలో తల దాచుకుంటున్నారు ప్రజలు. ఈ పరిస్థితికి కారణం సరిహద్దులలో సైన్యం; ఆ మోహరింపు ముద్దేశం దేశభద్రత అయితే భరించవచ్చు - కాని అది కేవలం రాజకీయ లబ్ధి కోసం అన్న నిజం అర్థం చేసుకుంటే మాత్రం మన నేతల మీద అసహ్యం పుడుతున్నది.

తమ తమ అవసరాల కోసం పాకిస్తాన్, ఇండియాలు రెండూ దౌత్యపరమైన దొంగాట నడుపు తున్నాయి. క్షమించరాని నేరం ఇది. ఉభయ దేశాల నేతలు తమ కుత్సితపు ఆలోచనలు మాని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మేలు బలిపెట్టడం నిల్పి, రెండు దేశాల మధ్య శాంతి, సామరస్య సంబంధాలు నెలకొల్పడానికి చిత్తశుద్ధితో కృషి జరపాలి.

జిమ్మీర్‌రైతు

8.2.1952

పేజీలు: 12 వెల: 0-3-0

కిరోసిన్‌ధర హెచ్చింపు

కిరసనాయిలు ధర గాలన్‌కు 0-1-6 పెంచారు. అంటే సీసాకు కాలణా పెరిగిందన్నమాట. ఇరాన్ నుండి వస్తుండిన చమురు దిగుమతులు ఆగిపోయి అంతకంటే దూర ప్రదేశమైన అమెరికా నుండి తెప్పించుకోవలసి వస్తున్నందున ధరీదు తప్పలేదని ప్రభుత్వము ప్రకటించింది. పెట్రోలు ధరీదు కూడా పెరిగింది.

ముఖ్యవార్తలు

గెల్పించిన ఒకే ఒక ఓటు

ఉత్తరప్రదేశ్‌లోని ఒక నియోజకవర్గంలో స్టేట్ శాసన సభకు ఒకే ఒక్క ఓటు మెజార్టీతో స్వతంత్ర అభ్యర్థి అవధేశ్ ప్రతాప్ మహాదేవ్ గెల్చాడు. పోటీలో ఉయనతో పాటుగా ఒక స్వతంత్ర అభ్యర్థి, ఆ వెనుకటే కాంగ్రెస్ అభ్యర్థి వచ్చారు. స్వతంత్ర అభ్యర్థికన్నా ఒక్క ఓటు, కాంగ్రెస్ అభ్యర్థికన్నా వాల్గు ఓట్లు మాత్రమే ప్రతాప్‌కు ఎక్కువ వచ్చాయి.

***

జాతీయ నిర్మాణ కార్యక్రమాలకు వచ్చే యేడాది బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం 180కోట్లు కేటాయించింది.

***

ఏలూరు పార్లమెంటు దిసభ్య నియోజకవర్గంలో ఇరువురూ రిజర్వుడు అభ్యర్థులే ఎన్నికయ్యారు. జనరల్ అభ్యర్థులు శొంఠి, గంధం, నోరులన్నా కూడా హరిజన్ అభ్యర్థులిరువురకు వెచ్చు ఓట్లు రావడం వల్ల వీరు ముగ్గురూ ఓడిపోయారు. వారిద్దరూ గెల్చారు.

***

అక్టోబరు 25న ప్రారంభమైన జనరల్ ఎన్నికలు చాలా భాగం జనవరి ఆఖరికే పూర్తయ్యాయి. ఉత్తర్‌ప్రదేశ్‌లోని హిమవత్పర్వత ప్రాంతాలలోని ఐదు జిల్లాలలో మాత్రమే ఫిబ్రవరి 21న పోలింగు జరుగుతుంది. ఈ విధంగా దేశం మొత్తం మీద ఎన్నికలు జరుపుటకు నాలుగు మాసాలు పట్టినట్లయ్యింది.

***

తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం నుండి 6వేల ఓట తేడాతో

తొరవ 10వ పేజీలో

50 ఏళ్లక్రితం

జనవాణి

రేషన్ కార్డులకు మంగళం!

ప్రైవేటీకరణ, ఆర్థిక సంస్కరణలు మొదలైనప్పటి నుంచి రాష్ట్రంలో పేద ప్రజల బతుకు దుర్భరమై పోయింది. సంస్కరణలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం క్రమంగా సబ్సిడీల్లో కోత విధిస్తోంది. గత రెండేళ్ల కాలంలో నుంచి ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వడం లేదు. జనవరిలో జరిగిన జన్మభూమిలో పింక్ కలర్ రేషన్‌కార్డులకు దరఖాస్తులు తీసుకొన్నారుగాని వాటి గురించి పట్టించుకొన్నవారు లేరు. నిత్యావసర ధరలు చుక్కలంటుతున్న రోజుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు చౌకదుకాణాలే ఆధారం. బోగస్ కార్డులను ఏరివేయాలని చెబుతూ ఏళ్లతరబడి అర్హులైన వారికి కార్డు లివ్వకపోవడం ప్రభుత్వ అసమర్థతేననవచ్చు.

నెల్లూరు కె.అరుణకుమారి

చెప్పేదొకటి-చేసేదొకటి!

నేర చరితులు రాజకీయాల్లో ప్రవేశించకూడదని వివిధ రాజకీయ పార్టీల నేతలువేదికలపై గొప్ప వుపన్యాసాలు ఇస్తుంటారు. కానీ నామినేషన్ల సమయం వచ్చేనరికి పలువురు నేరస్తులు అభ్యర్థులై పోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఉత్తరప్రదేశ్‌లో 100 మందికిపైగా నేరచరితులు వివిధ పార్టీల అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారంటే ఎవరిని ఏమనాలో అర్థం కావడం లేదు. ఉత్తరప్రదేశ్ గత శాసనసభలో వున్న 34మంది సభ్యులపై క్రిమినల్ కేసులున్నా వీరంతా అధికార ఫలాలు శుభ్రంగా ఆరగించారు. ఏదైన ప్రత్యేక చట్టం తెచ్చి నేరచరితులు నాయకులు కాకుండా చూస్తే తప్ప ప్రజాస్వామ్యం బతికిబట్టకట్టదు.

గూడూరు పి.వెంకయ్య

పాక్‌తో రోజుకోమాట

పాకిస్తాన్‌తో చర్చల కోసం మన ప్రధాని వాజ్‌పేయి రోజుకోమాట మాట్లాడడం ఆయన హోదాకు తగదు. సీమాంతర ఉగ్రవాదం ఆగిపోయేదాక చర్చల ప్రసక్తి లేదన్న వాజ్‌పేయి, ముషారఫ్‌ను ఆగ్రా చర్చలకు ఆహ్వానించారు. ఇటీవల ఆక్రమిత కాశ్మీర్‌ను అప్పగిస్తే తప్ప మాట్లాడే ప్రశ్నే లేదన్నారు. వాస్తవాధీన రేఖను అంతర్జాతీయ సరిహద్దుగా అంగీకరించే ఆలోచన కూడా లేదంటున్నారు. ఈ

తొరవ 10వ పేజీలో



ఆకాష్‌తో ప్రీ డిన్నర్...
మా ప్రథమవార్షికోత్సవ ఆఫర్
తరుణీమణులకు వాలంటైన్స్ డే స్పెషల్
మనిక : ఎటువంటి ఆహ్వానపత్రికలు, ఎంట్రీపాస్‌లు ముద్రించి ఇవ్వబడవు.
కేవలం తరుణీస్ ఫాషన్స్ ఆఫర్‌లో కొనుగోలు చేసిన బిల్లుతో మాత్రమే ప్రవేశ అర్హత.
తరుణీస్ ఫ్యాషన్స్ A/c
కోవెరదేవ్ బ్యాంక్ ఎదురుగా, ఎయిర్‌టెల్ బిల్డింగ్ వెనుక, ట్రంక్ రోడ్డు, నెల్లూరు-1, Ph: 304686
1.2.02 to 13.2.02 తేది లోపు జరిగిన కొనుగోలుపై మాత్రమే.
డి.ఆర్. ఉత్తమ A/c హోలులో కెపాసిటీని బట్టి ఆఫర్ ముగించబడును.
Hotel D.R. Uttama - Time 6 p.m.

ఆర్టీసి స్పీడ్‌కు ప్రైవేట్ బ్రేకు

నెల్లూరుసంగతులు

నెల్లూరు జిల్లాలో ప్రైవేటు హైటెక్ బస్సుల దెబ్బకు ఆర్టీసి చతికిలబడింది. ప్రైవేటు బస్సులు లాభాల రూటుపై స్పీడుగా పోతుంటే, ఆర్టీసి మాత్రం నష్టాల ముళ్లబాటలోనే కునుకుపాట్లు పడుతూ నడుస్తోంది. ప్రభుత్వానికి పన్ను కట్టకుండా, ఆర్టీసి ఆదాయానికి గండి కొడుతున్న హైటెక్ బస్సుల యజమానులకు, ఆర్‌టిఏతోపాటు, ఆర్టీసి అధికారుల అండదండలు పుష్కలంగా వున్నాయి. ఈ బస్సు యజమానులు అధికార తెలుగుదేశం పార్టీ నాయకులు కావడంతో ఒకే బస్సును డబుల్ నెంబర్ తోపాటు, పర్మిట్లు లేకుండా తిప్పుతున్నా పట్టించుకొనేవారు లేరు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆర్టీసికి పోటిగా ప్రైవేట్ హైటెక్ సర్వీసులు రోడ్ల మీదకు వచ్చేశాయి. నెల్లూరు టౌన్ నుంచి ప్రతిరోజూ హైదరాబాద్, విజయవాడ, బెంగుళూరు, ప్రొద్దుటూరులకు 20కిపైగా ప్రైవేటు హైటెక్ బస్సులు వందలాది ప్రయాణీకులతో వెళ్తున్నాయి. ఆర్టీసి బస్సులు మాత్రం ఖాళీగా రోడ్ల మీద తిరుగుతున్నాయి. ఆర్టీసి బస్టాండ్‌లోని హైటెక్ బస్సుల యజమానులు తమ ఏజంట్లను నియమించుకొని ఆర్టీసి బస్సులను ఎక్కను వచ్చిన వారిని సైతం ప్రైవేటు హైటెక్ బస్సుల్లో ఎక్కించుకొంటున్నారు. ఈ ప్రైవేటు హైటెక్ బస్సులను యజమానులు వేదాయపాళెం, కరెంటు ఆఫీసు సెంటర్, పద్మావతి సెంటర్, మద్రాసు బస్టాండ్, రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో బుకింగ్ పాయింట్లు పెట్టుకొన్నారు. ఈ పాయింట్ల వద్దకు బస్సులొచ్చి ప్రయాణీకులను ఎక్కించుకొంటుండడంతో వీటి పట్ల ప్రజలు ఆకర్షితులవుతున్నారు. కలర్ టివి, ఎసి, మంచి సీట్లు, శుభ్రమైన వాతావరణం కూడా ఈ బస్సు లెక్కను సహాయకారులుగా పనిచేస్తున్నాయి. ఆర్టీసి హైటెక్ బస్సులు చాలా వాటిల్లో కలర్ టివిలు పనిచేయక పోయినా పట్టించుకొనేవారు లేరు. ఈ ప్రైవేట్ హైటెక్ బస్సుల వాళ్లు రాత్రి పదిగంటల నుంచి తెల్లవారు జామున నాలుగు గంటల వరకు నెల్లూరు ఆర్టీసి బస్టాండ్

తొరవ 11వ పేజీలో



సంఘ సేవకుడు గండవరం సేతురామిరెడ్డిని సత్కరిస్తున్న నేదురుమల్లి జనార్దనరెడ్డి, రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన బివి నరసింహం, అనంతరామయ్య, డాక్టర్ బెల్జి శేషారెడ్డి, నేదురుమల్లి పద్మనాభరెడ్డి వున్నారు.

సర్కార్ జీతం - ప్రైవేట్ వైద్యం

నెల్లూరు పెద్దాస్పత్రిలో, జూబ్లీ, టిబి ఆస్పత్రుల్లో పనిచేసే డాక్టర్లు ఏళ్లతరబడి ఇక్కడే పాతుకపోయారు. పని చేయకుండానే జీతం తీసుకుంటూ ప్రైవేట్ ప్రాక్టిస్ చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు. వీరంతా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడే పెద్ద పెద్ద నర్సింగ్ హోంలు కట్టుకొని నిర్వహిస్తున్నారు. కొంత మంది డాక్టర్లు ఇక్కడే ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ఇక్కడే రిటైర్డ్ అయిపోయిన సంఘటనలు సైతం వున్నాయి. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎముకల వైద్యుడు డాక్టర్ పెంచలయ్య ఏళ్ల తరబడి పెద్దాస్పత్రిలో పనిచేస్తూ, ప్రభుత్వ వైద్యురాలైన ఆయన సతీమణి నిర్మలతో కలసి వహాబ్‌పేటలో నర్సింగ్‌హోం నిర్వహిస్తున్నారు. కొన్నాళ్లు పెద్దాస్పత్రి సూపరింటెండెంట్‌గా వుండిన కృష్ణారెడ్డి ప్రస్తుతం లీవ్‌లో వున్నా, ఆయన సతీమణి ప్రభుత్వాస్పత్రి పనిచేస్తున్న డాక్టర్ కామేశ్వరమ్మతో కలసి పొగతోటలో క్లినిక్ నిర్వహిస్తున్నారు. జూబ్లీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అంజనీబాయి, రమేష్‌రెడ్డినగర్‌లో పెద్ద నర్సింగ్ హోం కట్టుకొని, ఇక్కడకు వచ్చిన పేషంట్లను అక్కడకు రమ్మని వత్తిడి చేస్తున్నారు. జూబ్లీ ఆస్పత్రిలో డాక్టర్‌గా పనిచేసే రాజ్యలక్ష్మి పొదల కూరు రోడ్డులో నర్సింగ్‌హోం నడుపు

పాతుకుపోయిన డాక్టర్లు పట్టించుకోని పాలకులు

తున్నారు. పెద్దాస్పత్రిలో చెవి, ముక్కు వైద్యులు డాక్టర్ సంజీవరావుకు పొగ తోటలో నర్సింగ్‌హోం వుంది. ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేసే డాక్టర్లు పెంచలరెడ్డి, లక్ష్మీకాంతమ్మ, గంగాధర్ బయట ప్రాక్టీసుల్లో మునిగి తేలుతున్నారు. పెద్దాస్పత్రిలో ఫిజీషియన్ రమేష్‌బాబు సెలవు పెట్టి పొగతోటలో పెద్ద క్లినిక్ తెరిచారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి రెండు గంటల వరకే డ్యూటీ అయినందువల్ల నర్సింగ్ హోంల నిర్వహణకు డాక్టర్లకు అనుకూలంగా వుంది. అసలు ఇక్కడ డ్యూటికి రాకపోయినా అడిగేవారు లేరు. డ్యూటీల్లో వుండే సమయాల్లో తమ ఆస్పత్రుల నుంచి ఫోన్లు వస్తే డాక్టర్లు ప్రభుత్వాస్పత్రుల్లో రోగులను చూస్తూ, చూస్తూ వెళ్లిపోయిన సంఘటనలున్నాయి. దీని వల్లే పెద్దాస్పత్రి గడప తొక్కను రోగులు కూడా హడలి పోతున్నారు. రాజకీయ పలుకుబడి, అర్థబలం వల్ల ప్రభుత్వ డాక్టర్లు ఆడిందే ఆట పాడిందే పాటగా వుంది.

సేతురామిరెడ్డికి అరుదైన సత్కారం

నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేస్తే ఆ వ్యక్తిని ప్రజలు మరవరనే దానికి 1తేది టౌన్‌హాల్‌లో జరిగిన గండ

తొరవ 11వ పేజీలో

నివేదిక ఇవ్వకపోతే తోలుతీస్తా

నెల్లూరు పట్టణంలో అక్రమ కొళాయిల జాబితాను పది రోజుల్లో తయారు చేసి తన టేబుల్‌పై పెట్టని సిబ్బంది తోలు తీస్తానని మునిసిపల్ కమిషనర్ సోమిరెడ్డి హెచ్చరించారు. సోమవారం మునిసిపల్ మీటింగ్ హాల్‌లో ఇంజనీరింగ్, రెవిన్యూ, వాటర్ వర్క్స్ సిబ్బందితోపాటు కమిషనర్ ఒక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. గతంలో ఒక సర్వే జరిపి అక్రమ ఎస్టిమేషన్ ఛార్జీలు, ఇప్పటి వరకు వారి వద్ద పన్ను బకాయిల జాబితా కూడా తయారు చేయమన్నారు. మునిసిపల్ అక్రమ కొళాయిలను క్రమబద్ధీకరిస్తే మునిసిపల్ ఆదాయం పెరుగుతుందన్నారు. మునిసిపల్ రెవిన్యూ సిబ్బంది కూడా ఐకమత్యంగా పని చేసి వసూళ్లు వేగిరపర్చాలన్నారు. మునిసిపల్ పనులు జరిగేచోట పని విలువ కోసం వాడే మెటీరియల్స్, ఇతర వివరాలు తెలిపే బోర్డులు పెట్టించమన్నారు. అన్ని శాఖలు తమ శాఖల వివరాలన్నీ పొందుపరిస్తే వాటిని కంప్యూటరీకరించే చర్యలు చేపడుతానన్నారు. కమిషనర్ బెదిరింపులకు సిబ్బంది ఎంత మాత్రం బెదురుతారో ఏ మేరకు వాస్తవ లిస్ట్ సమర్పిస్తారో పక్షం రోజులాగితే తెలిపోతుంది.

పాపిరెడ్డి ఉన్నది వున్నట్లు మాట్లాడే వ్యక్తి!

బెజవాడ పాపిరెడ్డిని ఆదర్శంగా తీసుకొని పని చేస్తానని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 5తేది టౌన్‌హాల్‌లో జరిగిన బెజవాడ పాపిరెడ్డి సంతాపసభకు విచ్చేసి

తొరవ 11వ పేజీలో

దొంగ కుళాయిలపై కమీషనర్ కన్నెర్ర

కొళాయిల లిస్ట్ తయారు చేసి వున్నామని, దాన్ని తీసుకొని పరిశీలించమని వాటర్ వర్క్స్ సిబ్బంది చెప్పగా, ఆ లిస్ట్ దొంగలిస్ట్; దాన్ని నేను తీసుకోను. కొత్త లిస్టు తయారుచేసి నా టేబుల్‌పై పెట్టండి. కొన్ని ప్రాంతాల్లో నేను స్వయంగా తనిఖీ చేసి ఆ లిస్ట్ ఎంత పారదర్శకంగా తయారు చేసింది పరిశీలిస్తా. దీన్ని కూడా పాత లిస్ట్ మాదిరి తయారు చేస్తే వారిని పదిలిపెట్టనన్నారు. ఎస్.ఎస్.డి.పి పథకం క్రింద పేదలకు మంజూరుచేసిన కొళాయిల తాలూకు

ఉద్యోగం అక్కడ - ఊడిగం ఇక్కడ

ప్రభుత్వ ఉద్యోగులకు కోచింగ్ సెంటర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా ఉంది. పని చేయకుండానే వేలాది రూపాయలు జీతం తీసుకొంటూనే, నెల్లూరులో కోచింగ్ సెంటర్‌లు నిర్వహిస్తున్న వారిని అధికారులు ఏం చేయలేక పోతున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో గ్రామ కార్యదర్శులు, బిఇడి టీచర్లు, లెక్చరర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే పలువురు తమ విధులకు హాజరు కాకుండా నెల్లూరుటౌన్‌లో జల్సాగా కోచింగ్ సెంటర్లు నడుపుకొంటున్నారు. వీరంతా ప్రభుత్వ జీతంతోపాటు కోచింగ్ సెంటర్ల నిర్వహణ ద్వారా లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు. మద్రాస్ బస్టాండ్ సెంటర్ మధ్య వున్న మాస్టర్స్ కోచింగ్ సెంటర్‌ను కలువాయి మండలం చింతలాత్మకూరులోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు స్వతంత్రారెడ్డి, మరో ఇద్దరు అధ్యాపకులు లక్ష్మీనారాయణ, రాజారెడ్డిలు కలసి నడిపిస్తున్నారు. అదేవిధంగా తిప్పరాజువారివీధిలోని ఆదర్శ కోచింగ్ సెంటర్‌లో బాధ్యతలన్నీ రాపూరు జూనియర్ కాలేజి ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ జి.కృష్ణమూర్తి, కలువాయి మండలం బాలాజీరావుపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వెంకట్, పొదలకూరు మండలం తాడిపత్రి గ్రామ కార్యదర్శి శివప్రసాద్,

కోచింగ్ సెంటర్లలో ఖుషీ

ఆత్మకూరు విడిసి ఎం.డి. అజీజ్‌లు చూస్తున్నారు. ఫోర్ట్ టౌన్ పోలీసు స్టేషన్ ప్రక్కనగల వెంకటేశ్వర డిగ్రి కాలేజీలో ఎస్వీజిఎస్ డిగ్రి కాలేజీ లెక్చరర్లు బాబూరావు, కొండారెడ్డి పనిచేస్తున్నారు. నెల్లూరుతోపాటు దాకలివీధిలోని పలు కోచింగ్ సెంటర్లలోనూ గ్రామకార్యదర్శులు, బిఇడి టీచర్లు, పలువురు ప్రభుత్వ కాలేజీల్లోని లెక్చరర్లు పని చేస్తున్నారు. ఈ సెంటర్లలో పనిచేసే చాలా మంది మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేసేవాళ్లే. తేదివేయని లీవ్‌లెటర్‌ను తాము పనిచేసే ఆఫీసుల్లో పెట్టి, అక్కడి మిగతా సిబ్బందిని మేనేజ్‌చేసి మూడు నాలుగు రోజులకు ఒకసారి విధులకు హాజరై తిరిగి టౌన్‌కు వచ్చేస్తున్నారు. జీతాలు మాత్రం 1తేది ఖచ్చితంగా వెళ్లి తెచ్చుకొంటున్నారు. ఉపాధ్యాయులు విధులకు గైర్హాజరు కావడం వల్ల పాఠశాలల్లో సిలబస్ పూర్తి కావడం లేదు. గ్రామ కార్యదర్శుల నిర్వహించవల్సిన పనులు కూడా నిలబడి పోతున్నాయి. ఈ మధ్య కోచింగ్ సెంటర్ పనిచేస్తున్న వారిని ఎన్ఎస్‌యుఐ విద్యార్థి సంఘం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొంది. కాని ఉన్నతాధికారులు మాత్రం ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదు.

మురళీకృష్ణ 70A/c రెస్టారెంట్
మద్రాసు బస్టాండు సెంటర్, నెల్లూరు. ఫోన్ : 327522.
ప్రతిరోజు సా॥ 4 గం॥ నుండి
స్పెషల్ టిటమ్స్ ఉన్నవి
★దోశ ★పాయ
★పరోట ★కుర్మా
మరియు ఎన్నోరకాలు మీ కోసం..

UKAds. Ph:329873

కొమ్మిగారి కరెంట్ దొమ్మి!

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు చేజర్ల మండలం పుల్లనీళ్లపల్లి గ్రామంలో త్రవ్వించిన రొయ్యల గుంటలకు లక్షలాది రూపాయల విలువ జేసే కరెంటు సామాన్లు 'రీకో' నుండి కూర్చి పెట్టింది. లక్ష్మయ్య నాయుడు ఈ మధ్య తీరికగా ఉండటంతో పుల్లనీళ్లపల్లిలో

రొయ్యలగుంటలకు 'రీకో' వారి సేవలు

40 ఎకరాల రొయ్యల గుంటలు త్రవ్వారు. వీటికి విద్యుత్ సరఫరా చేయడం కోసం స్థంబాలు, వైరు, ట్రాన్స్‌ఫారం, కండెన్సర్లు, ఇతర వస్తువుల కోసం ట్రాన్స్‌కోకు ఐదు లక్షల రూపాయలకు పైగా డిపాజిట్ కట్టాలి. ఎమ్మెల్యే కాకపోయినా అధికార పార్టీ నేత కాబట్టి 'కొమ్మి' ఆత్మకూరు గ్రామీణ విద్యుత్ సహకార సంఘం (రీకో) అధికారులను ఏం బెదరించాడో ఏమో తెలియదు. రీకో నుంచి 35 కరెంట్ స్థంబాలు, ఒక 100 కెవి ట్రాన్స్ ఫారం, ఐదు కిలోమీటర్లు వేసుకొనే వెనలుబాటున్న వైరు, ఇతర పరికరాలన్నీ రహస్యంగా పుల్లనీళ్లపల్లికి తరలి వెళ్లి పోయాయి. ట్రాన్స్‌కో విజిలెన్స్ సిబ్బందికి అనుమానం వచ్చి ఈ రొయ్యల గుంటలపై జనవరి 30తేది దాడి చేయగా 'రీకో' ముద్రలున్న సామాన్లన్నీ బయట పడ్డాయి. గుంటలకు పెట్టుకొన్న విద్యుత్ కనెక్షన్లకు కూడా డిపాజిట్ కట్టకుండానే లక్ష్మయ్య నాయుడు వాడుకొంటున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసింది. ఈ గుంటలు తనవి కావని తన తమ్ముడు సిద్ధునాయుడువి అని చెబుతూ ఈ వ్యవహారాన్ని మసిపూసి మారేడు కాయ చేయను కొమ్మి హైదరాబాద్‌లో కూర్చొని

కొరవ 8వ పేజీలో

ఓర్వలేకనే అపనిందలు

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పనికి ఆహారం పథకం అమలు చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ పని కట్టుకొని విమర్శలు చేస్తుందని మార్కెటింగ్ శాఖ మంత్రి దామంచర్ల ఆంజనేయులు, ఒంగోలు ఎమ్పీ కరణం బలరాం, మాజీ మంత్రి మాదాల జానకిరాం ధ్వజమెత్తారు. 4తేది ఉదయగిరిలో విలేఖరులతో

కాంగ్రెస్ విమర్శలపై దామంచర్ల, మాదాల విసురు

మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కొన్ని పథకాల అమలులో లొసుగులున్న మాట వాస్తవమే. అయితే వాటిని ఆచరణలో సవరించుకొని సక్రమ మార్గాన నడిపించేందుకు కృషి జరుగుతున్న సమయంలో, పని లేని కాంగ్రెస్ నాయకులు తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. దీని వల్ల గ్రామాభివృద్ధి కుంటుపడుతుందన్న విషయం వారు గ్రహించడం లేదంటూ విమర్శించారు. మాజీ మంత్రి మాదాల జానకిరాం, వణుకు బెణుకు లేకుండా, పనికి ఆహార పథకంలో ఉన్న లొసుగులు తద్వారా ఆ పనులు చేపట్టిన వారు పడే అవస్థలు, దీనికి ప్రభుత్వం తక్షణమే చేపట్టాల్సిన మార్పుల గురించి మంత్రి, శాసనసభ్యుడు ఎమ్పీకి సూచనచేసి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించాలని కోరారు. అలాగే సామాన్య కార్యకర్త నుండి జిల్లా పరిషత్ ఛేర్మన్ స్థాయికి ఎదిగిన చెంచలబాబు యాదవ్, స్థాయి మరచి గ్రామ స్థాయిలో జరిగే కొన్ని చిన్న చిన్న విషయాలపై దృష్టి సారించి అభివృద్ధిని అడ్డుకొంటున్నాడని, దీనికి చెంచలబాబు యాదవ్ రాజకీయ

కొరవ 8వ పేజీలో



జగదేవిపేటలో మంచినీటి పథకపు శంకుస్థాపన సభలో మాట్లాడుతున్న సమాచారమంత్రి నేదురుమల్లి చంద్రమోహన్ రెడ్డి వేదికపై ఎమ్పీ రాజేశ్వరమ్మ, జడ్పీ ఛేర్మన్ చెంచలబాబు, ఆర్డీఓ వెంకటేశ్వర్లు వున్నారు.

నాణ్యతలోపం అధికార్లదే పాపం

రోడ్లు, ఇతర అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించేందుకు కారణం అధికారులేనని, అభివృద్ధి పనులు నిత్యం ప్రజలు గమనిస్తుండాలని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఇందుకూరుపేట మండలం జగదేవిపేట గ్రామంలో బుధవారం 20లక్షల రూపాయల ఖర్చుతో నిర్మింప తలపెట్టిన వాటర్ స్కీంను శంఖుస్థాపన చేసిన అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రోడ్ల పనులు సక్రమంగా జరగడం లేదని నాణ్యత లోపించిందని, నాసిరకంగా తయారయ్యాయని సభాధ్యక్షుడు నెల్లూరు మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి, మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనికిసమాధానంగా చంద్రమోహన్‌రెడ్డి అధికారుల్లో అవగాహన లోపించిందని విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తున్నారని సంబంధిత అధికారులపై ధ్వజమెత్తారు. సర్వేపల్లి నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణం, రక్షిత నీటి పనులకు సంబంధించి కోట్ల రూపాయల పనులకు తాను ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకొన్నానని అయితే పనులు చేపట్టడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కాలేదని మంత్రి అధికారులపై విరుచుకపడ్డారు. జగదేవిపేట ఆస్పత్రి నిర్మాణానికి తన వంతుగా ఎకరా భూమిని జె.కె.రెడ్డి విరాళంగా ఇవ్వడం అభినందించాల్సిన విషయమన్నారు. మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో పనికి ఆహార పథకం క్రింద నాలుగు లక్షల రూపాయల పనులు మంజూరయ్యాయని గ్రామానికి పక్కా ఇళ్లు మంజూరు

సోమిరెడ్డి ధ్వజం

తక్కువేనని ఈ విషయంలో మంత్రి శ్రద్ధతో కృషి చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ ఛేర్మన్ చెంచలబాబు యాదవ్ మాట్లాడుతూ జగదేవిపేటలో అభివృద్ధి పనులకుగాను 70వేల రూపాయలు జడ్పీ నిధుల నుండి మంజూరు చేయించానన్నారు. నెల్లూరు ఎమ్పీ రాజేశ్వరమ్మ తన ప్రసంగంలో మండల నాయకుల పేర్లు తప్పులతడికలు చెప్తుండగా చంద్ర మోహన్‌రెడ్డి కలుగజేసుకొని నాయకుల పేర్లు నేను చెప్పుకుంటానని అనడంతో ఎమ్పీ మాట్లాడం మొదలు పెట్టారు. సభలో ఇందుకూరుపేట మండలా ధ్యక్షుడు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి కూడా మాట్లాడారు.

మార్కెటింగ్ కమిటీల ద్వారా గిట్టుబాటు ధర

రైతులు శ్రమపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించేంత వరకు మార్కెటింగ్ కమిటీ గోదాముల్లో నిల్వ వుంచుకొనే సదుపాయం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టి అమలు చేసే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో వుందని రాష్ట్ర మార్కెటింగ్ గిడ్డంగుల శాఖ మంత్రి దామంచర్ల ఆంజనేయులు ప్రకటించారు. ఉదయగిరి మార్కెటింగ్ కమిటీ పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మార్కెటింగ్ కమిటీలు పూర్తి స్థాయిలో అండగా వుండేటట్లు చర్యలు చేపడతామన్నారు. గోదాముల్లో రైతులు నిల్వ చేసిన ధాన్యంలో 75శాతం డబ్బును నామమాత్రపు వడ్డీతో అందజేస్తామని మంత్రి చెప్పారు. నిల్వ చేసిన ధాన్యం మూడు నెలల వరకు విక్రయించని యెడల తదుపరి జరిగే రోజులకు చెల్లించిన డబ్బుకు సన్నకారు రైతులకు 5శాతం, పెద్ద రైతులకు 10శాతం వడ్డీ విధిస్తామని

కొరవ 8వ పేజీలో

పనికి ఆహారం - నేతలకు పలహారం

జిల్లాలో అమలు జరుగుతున్న పనికి ఆహార పథకం, తెలుగుతమ్ముళ్లకు పూర్తి స్థాయిలో ఫలహార పథకం కాకుండా జిల్లా పరిషత్ ఛేర్మన్ చెంచలబాబు అడ్డుకొంటున్నందుకే, మార్కెటింగ్ శాఖ మంత్రి దామంచర్ల ఆంజనేయులు సహించలేక అవాకులు చెవాకులు పేలారని ఉదయగిరి మండలాధ్యక్షుడు, పిసిసి సభ్యుడు షేక్ షబ్బీర్ ధ్వజమెత్తారు. మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో ఏ గ్రామంలో చూసినా పనికి ఆహారం పథకం అమలులో లొసుగులున్నాయని, ఇచ్చిన బియ్యం అప్పణంగా అమ్ముకొని సొమ్ము చేసుకొంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు చేసే తప్పిదాలు, ప్రభుత్వ ధనం దుర్వినియోగం కాకుండా జడ్పీ ఛేర్మన్ అడ్డుకోవడం మంత్రులకు, ఎమ్పీ, ఎమ్మెల్యేలకు తప్పుగా కనిపించిందంటే వారు ఎంత మాత్రపు ప్రజాప్రతినిధులో ప్రజలు గ్రహించాలన్నారు. నిండు సభలో నాయకులు, బాధ్యతగల మంత్రి, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అక్రమాలను ప్రోత్సహించడం, ఎంత వరకు సబబని షబ్బీర్ ప్రశ్నించారు. మంత్రులు, శాసనసభ్యుల ప్రవర్తనలో

జిల్లావార్తలు

మార్పు రాకుంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపట్టాల్సి వస్తుందన్నారు.

దడదడలాడించిన దంతులూరి ప్రమాణం

ఉదయగిరి మార్కెటింగ్ కమిటీ ఆరవ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా జరిగింది. ఛేర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన దంతులూరి వెంకటేశ్వరరావు నియోజకవర్గంలోని అన్నీ మండలాల పరిధిలోని గ్రామాల నుండి క్రింది స్థాయి కార్యకర్తల నుండి పై స్థాయి నాయకుల వరకు కార్యక్రమానికి హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. అదే విధంగా శాసనసభ్యుడు కంభం విజయరామిరెడ్డి సహకారంతో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి దామంచర్ల ఆంజనేయులు, ఎమ్పీ కరణం బలరాం, కావలి ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి, మాజీ మంత్రి మాదాల జానకిరాం లతోపాటు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, బీద రవిచంద్ర, వైటి.నాయుడు తదితరులను ఆహ్వానించి కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయించారు. స్థానిక బస్టాండు నుండి మార్కెటింగ్ కార్యాలయం వరకు నేతలు

కొరవ 12వ పేజీలో

ప్రథమ వార్షికోత్సవము
మా ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా
4.2.2002 తేది నుండి 16.2.2002 లోగా జిల్లా ప్రజలకు
ఈ క్రింది కానుకలు సమర్పిస్తున్నాం.
కుర్లాన్ కంపెనీ ఒక బెడ్ కొన్నవారికి 2 పిల్లోస్ ఉచితం
ప్రతి నేషనల్ ప్లానెట్ ఫైబర్ చైర్ కొనుగోలుపై
ఒక కూపన్ పొంది డ్రాలో గెలుపొందినవారికి
బ్లాక్ & వైట్ పోర్టబుల్ టి.వి. ఉచితం
ప్రతి రూ.2,000లు కొనుగోలుపై
ఒక కూపన్ పొంది డ్రాలో గెలుపొందినవారికి
2 కిలోల వెండిని ఉచితంగా గెలుచుకోండి
డ్రా తేది 17.2.2002 సాయంత్రం 6.00 గంటలకు
రాజా ఫర్నిచర్ సెంటర్
ఆర్.ఆర్. స్ట్రీట్, (నర్తకి థియేటర్ ఎదురుగా), నెల్లూరు. ఫోన్: 304061

నెల్లూరు వుబ్బరంలో విలక్షణుడు

కోవూరుకు ఎక్కువగా ఎమ్మా నిధులు

తాను ఎమ్మెల్సీగా నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు తన కోటాలో 6కోట్ల 16లక్షల 30వేల 485 రూపాయలు మంజూరు చేయించినట్లు ఎమ్మా రాజేశ్వరమ్మ స్పష్టం చేశారు.

అల్లూరు	రూ.67,89,865
కోవూరుకు	రూ.1,70,00,270
ఆత్మకూరు	రూ.1,22,56,270
రాపూరు	రూ.60,85,270
నెల్లూరు	రూ.1,04,90,540
సర్వేపల్లి	రూ. 80,10,635
గూడూరు	రూ63,27,635

లిచ్చారు. ఏ పనులకు ఈ నిధులు మంజూరు చేసింది బుచ్చిలోని తన కార్యాలయానికి వచ్చి చూసుకోవచ్చునని స్పష్టం చేశారు.

విఆర్‌కు టూ టౌన్ ఎస్‌ఐ

నెల్లూరు టూటౌన్ ఎస్‌ఐ బల్లి రవిచంద్రను, ఎస్పీ శ్రీనివాసరెడ్డి 7తేది విఆర్‌కు పిల్చారు. టూ టౌన్ పరిధిలో తన ఉత్తర్వు ప్రకారం షాపులు మూయించడంలో ఎస్‌ఐ విఫలమవడంతో పాటు, కిరాణా కొట్లలో సైతం అర్ధరాత్రి దాటాక మద్యం అమ్ముతుండడం, ఈ వ్యవహారం బట్టబయలు కావడంతో ఎస్‌ఐని ఎస్పీ విఆర్‌కు పిల్చారు. మూడు నెలల క్రితం బ్యాంకు డ్రాఫ్ట్‌ల ఫోర్జరీ కేసు విషయంలో రవిచంద్రను ఎస్పీ విఆర్‌కు పిల్చారు. కాని ఈ వ్యవహారంలో తాయన తప్పులేదని రెండు రోజుల్లో నిర్ధారణకు వచ్చి మళ్లీ పోస్టింగ్ యిచ్చారు. కాని ఈసారి ఎస్‌ఐ రవిచంద్ర బాధ్యతల విఫలం విషయం బట్టబయలయ్యిందని పోలీసు వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. మూడు నెలల క్రితం విఆర్‌కు వెళ్లి మళ్లీ డ్యూటీలో చేరిన నాయుడుపేట ఎస్‌ఐ సుబహాన్‌ను కూడా ఎస్పీ 7తేది విఆర్‌కు పిల్చారు.

నెల్లూరు డాక్టర్‌కు బంగారు పతకం

నెల్లూరులో సూపర్ స్పెషాలిటీ కిడ్నీ స్పెషలిస్ట్ డాక్టర్ ఎస్‌వి.ఎల్.నారాయణరావు డిఎన్‌బి (నెఫ్రాలజి) పరీక్షలో దేశ స్థాయిలో ప్రథముడిగా నిలచి బంగారు పతకాన్ని సాధించారు. పత



కాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా, కేంద్ర ఆరోగ్య మంత్రి సిపి ఠాకూర్ ఢిల్లీలో ఇటీవల అందించారు. డాక్టర్ నారాయణరావు తన విద్యాభ్యాసమంతా బంగారు పతకాల పంట పండించారు. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో ఎంబిబిఎస్ చదివే సమయంలో యూనివర్శిటీ ఫస్ట్ వచ్చారు. ఎంబిబిఎస్‌లో నాలుగు గోల్డ్ మెడల్స్‌తో పాటు, ఉత్తమ విద్యార్థి మెడల్ కూడా పొందారు. ఎండీ కోర్సు చదివే సమయంలో అరుదైన డిస్టింక్షన్ 'ఎ'గ్రేడ్ సాధించారు. డిఎం ప్రవేశ పరీక్షలో రాష్ట్రంలో ప్రథమ ర్యాంకు పొంది ఉస్మానియా యూనివర్శిటీలో డీఎం పూర్తి చేశారు. మెడికల్ ఫీల్డ్‌లో మల్టీ గోల్డ్ మెడలిస్ట్, నెఫ్రాలజి సూపర్ స్పెషలిస్ట్ అయిన డాక్టర్ నారాయణ రావు, మల్టీ మెడికల్ డిగ్రీల స్పెషలిస్ట్‌గా కూడా గుర్తింపు పొందడం నెల్లూరుకే గర్వకారణం.

అపూర్వ అకడమిక్ మెడికల్ టాలెంట్ వున్న డాక్టర్ నారాయణరావు క్లిష్టమైన వ్యాధుల నిర్ధారణ, సరైన మెరుగైన, అందరికీ అందుబాటులో వున్న వైద్యం ప్రజలకు అందించాలని జమీన్ రైతు ఆకాంక్షిస్తూ, ఈ యువడాక్టర్ మరెన్నో కీర్తి శిఖరాలు ఎక్కాలని మనసారా కోరుకొంటూంది.

నెల్లూరులో లండన్ డాక్టర్ ఉపన్యాసం

ప్రఖ్యాతి గాంచిన లండన్‌లోని విలియం హార్వే హాస్పిటల్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ డేవిడ్ జె.క్లగ్‌మన్ 7తేది నెల్లూరు వచ్చారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో అత్యాధునిక ఎముకల వైద్యం - శస్త్ర చికిత్సల విధానాలపై క్లగ్‌మన్ మాట్లాడారు. నెల్లూరీయుడు లండన్‌లోని విలియం హార్వే హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ గడ్డం కుమార్‌రెడ్డి, క్లగ్‌మన్‌ను నెల్లూరు తీసుకొచ్చారు.

డాక్టర్ అశోక్‌కు సన్మానం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి, జాతీయ స్థాయిలో ఉత్తమ అధ్యక్షునిగా ఎన్నికైన నెల్లూరు డాక్టర్ అశోక్‌ను నెల్లూరు ఐఎంఏ కార్యవర్గం ఆలస్యంగా గుర్తించి 7తేది రాత్రి సన్మానించింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఐఎంఏ కార్యవర్గాలు డాక్టర్ అశోక్‌ను ఘనంగా సన్మానించాయి. ఆలస్యంగానైనా చేసిన పొరపాటును నెల్లూరు డాక్టర్లు తెలుసుకొని సన్మానించారు. జాతీయ స్థాయిలో ప్రతిభను గుర్తించినా జిల్లా స్థాయిలో గుర్తించక పోతే ఎలా?

కవిత్రయ జయంత్యుత్సవాలు

వర్ధమాన సమాజం, తిక్కవరపు రామిరెడ్డి కవిత్రయ జయంతి సంఘం సంయుక్తంగా కవిత్రయ జయంత్యుత్సవాలను 9, 10, 11తేదుల్లో టౌన్‌హాల్‌లో నిర్వహిస్తున్నాయి. కార్యసరళి, పూర్తి వివరాలు వచ్చేవారం అందిస్తాం.

భూతవైద్యుడ్ని పట్టుకోలేక పోయారు

భూతవైద్యం పేరుతో నెల్లూరు డ్వెవర్స్ కాలనీలోని మైనర్ బాలికపై అత్యాచారం చేసిన గుంజి ప్రసాద్‌ను సైతం పోలీసులు పట్టుకోలేక పోయారు. ఈ యువ మాంత్రికుడు తెలివిగా బుధవారం రెండవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట లొంగిపోయాడు. ఇతడ్ని 18తేది వరకు జిల్లా జైలులో రిమాండ్‌లో వుంచాల్సిందిగా న్యాయమూర్తి శ్రీదేవి ఆదేశాలు జారీ చేశారు. కీలకమైన కేసుల్లో నిందితులను సైతం పోలీసులు పట్టుకోలేక పోతేఎలా?

కామాక్షితాయి మెడికల్ ల్యాబ్ ఘనత

నెల్లూరు గాంధీనగర్‌లోని కామాక్షితాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ల్యాబ్ ఒక్కాలజి సంస్థ ప్రారంభించిన, ల్యాబ్ ఒక్కిషియస్ (డిపిఎల్‌టి) కోర్సులో చదివిన విద్యార్థులు పరీక్షల్లో మంచి ప్రతిభ చూపారు. ఎస్వీ యూనివర్శిటీ 2001 బ్యాచ్‌కు నిర్వహించిన పరీక్షల్లో ఈ ల్యాబ్ నుంచి పరీక్షలు వ్రాసిన విద్యార్థులు 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో శ్రీమతి నాగలక్ష్మి అనే విద్యార్థిని డిస్టింక్షన్‌లో పాసై రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించినట్లు సంస్థ నిర్వాహకుడు డాక్టర్ నాగరాజా రావు చెప్పారు.

వినోదాల సందడి

నెల్లూరీయుడు, నృత్యేంద్రజాలం ప్రక్రియ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మెజీషియన్ రాంజీ ఈ నెల 24తేదీ కస్తూరిబా కళాక్షేత్రంలో వినోదాల సందడి పేరిట ప్రత్యేక కళా ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో సినీనటుడు ఆలీ బృందం హాస్యం, పెద్ద పేరున్న మిమిక్రీ, వెంట్రిలాక్విజమ్ కళాకారుడు శ్రీనివాస్ మిమిక్రీ, సినీనటుడు జెన్ని మూకాభినయం, సింహపురి సుధాకర్ ఎన్టీఆర్ వేషధారణ, కుమారి రోహిణి, మానసలు తన నృత్య కౌసల్యాన్ని ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు.

టివిలో అడ్వకేట్ అనంతరామయ్య

నెల్లూరు టౌన్‌లో సీనియర్ న్యాయవాది వేములపాటి అనంత రామయ్య జీవితంలో ముఖ్య ఘోషాలు 10తేది రాత్రి 7.30 నుంచి 8.30 వరకు సిటి కేబుల్ మ్యూజిక్ ఛానల్‌లో వేదిక - వేదుక కార్యక్రమంలో ప్రసారమవుతాయి. చూచి అభిప్రాయం చెప్పమంటున్నారు అనంతరామయ్య.

రేడియోలో గోపాలరావు కథ

జమీన్‌రైతు చిత్ర సమీక్షకుడు గ్రిద్దలూరు గోపాలరావు వ్రాసిన 'వీర గాధ' అనే కథ ఈ నెల 11తేది సోమవారం మధ్యాహ్నం 12.50 నిమిషాలకు విజయవాడ రేడియో కేంద్రం ప్రసారం చేస్తుంది. వీని అభిప్రాయం చెప్పమంటున్నారు గోపాలరావు.

హెర్మిట్ వెర్మి కంపోస్ట్

మాజీ డిఐజి కె.బాలకొండయ్య వానపాములు తయారు చేసే ఎరువు (వెర్మి కంపోస్ట్) వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 10తేది ఐఎంఏ హాలులో ఈ కొత్త పద్ధతి విషయమై చెప్పేందుకు రైతు సదస్సు ఏర్పాటు చేశారు. దీనిలో ఐఎఫ్ఎస్ అధికారులు ఎస్.కె.దాస్, కృష్ణభూపాల్‌రావు, శాస్త్రవేత్తలు వై.సత్యనారాయణ, కె.గోపాల్‌రావు, శివప్రసాద్ పాల్గొని రైతుల సందేహాలు తీరుస్తారు. ఆసక్తివున్న రైతులను ఈ సదస్సుకు రమ్మంటున్నారు బాలకొండయ్య.

వై.బి.రెడ్డిశతజయంతిసభ

వర్ధమాన సమాజం పండిత పోషకులు వై.బి.రెడ్డి శతజయంతి మహోత్సవాన్ని 18తేది టౌన్‌హాల్‌లో జరుపుతుంది. ఈ సభకు సీనియర్ న్యాయవాది పి.వి.రమణారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

కొనవ 7వ పేజీలో

సోమిరెడ్డికి తాళ్లపాక 'పాగ'

నెల్లూరు మున్సిపల్ కమీషనర్ సోమిరెడ్డిపై యుద్ధం ప్రకటించేందుకు మున్సిపల్ పాలకులు సన్నద్ధం అయ్యారు. గత రెండేళ్లుగా పూర్తిగా గాడి తప్పిన మున్సిపాల్టీని దారిలో పెట్టేందుకు సోమిరెడ్డి చేస్తున్న ప్రయత్నాలు ఛైర్‌పర్సన్ అనురాధకు, తెలుగుదేశం, కాంగ్రెస్ కొన్సిలర్లకు కంటగింపుగా ఉన్నాయి. కమీషనర్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన వారం రోజులలోపుగానే సోమిరెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని ఒక దారికి తీసుకొచ్చారు. సిబ్బందిని అదిరించే బెదిరించే అదుపు చేసుకున్నాడు. జిల్లా కలెక్టర్‌తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి, దాదాపు ఐదు గంటల పాటు మున్సిపల్ అవతవకలపై సమీక్ష చేసి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించారు. రౌడీలకు, గూండాలకు నిలయమై ఘర్షణలకు, కొట్లాటలకు, సిబ్బందిపై దౌర్జన్యానికి ఆలవాలంగా మారిన మున్సిపాలిటీలో, 'ఎస్పీ'ని ముందు పెట్టి వాటికి అవకాశం లేకుండా చేయగలిగాడు. చెత్త ట్రాక్టర్ల పేరుతో చెత్త చెత్తగా నిధులు మింగిన వారికి, మంచినీళ్ల ట్యాంకర్ల మాయాజాలంలో లక్షలు దోచిన వారికి మింగుడుపడకుండా తయారయ్యాడు. శానిటరీ, రెవిన్యూ సిబ్బంది బూజు దులిపి వారిని కార్యోన్ముఖుల్ని చేశాడు. దొంగ కొళాయిలు, అక్రమ కట్టడాలపై రాజకీయాలకు అతీతంగా యుద్ధం ప్రకటించాడు. దీంతో ఛైర్‌పర్సన్‌లోనూ, కొన్సిలర్లలోనూ దడ పుట్టుకొచ్చింది. కమీషనర్‌గా సోమిరెడ్డి వుంటే తమ పప్పులు వుడకవని గమనించి, ఆయనను తప్పించే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. గతంలో కమీషనర్లుగా పనిచేసిన వేమారెడ్డి, వెంకటరెడ్డిలిద్దరూ వెన్నెముకలేని వారే. ఛైర్‌పర్సన్ కొంగు పట్టుకొని తిరిగినవారే. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల విషయంలో ఆమె మాట జవదాటిన వారు కాదు. సిబ్బంది జీతాలకు, పట్టణంలో అభివృద్ధి పనులకు డబ్బున్నా, లేకపోయినా, కమీషన్ల కక్కుర్తి కోసం కాంట్రాక్టర్లకు టంచన్‌గా బిల్లులు చెల్లించే వాళ్లు - చెత్త, మంచినీళ్ల ట్రాక్టర్లు రోడ్లపై తిరగకపోయినా, బిల్లులు చేసి అప్పనంగా సమర్పించుకున్న వారే - సోమిరెడ్డి కమీషనర్‌గా వచ్చినప్పటి నుంచి, కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపునకు సీనియారిటీ లిస్టును భచ్చితంగా అమలు చేయడంతో పాలకులకు పాలు పోవడం లేదు. దొంగ బిల్లుల విషయంలో ఆయన నిసిత పరిశీలన చేస్తుండటంతో వారి ఆదాయానికి గండి పడిపోయింది. దీంతో ఏదో ఒక విధంగా కమీషనర్ సోమిరెడ్డిని బదిలీ చేయించాలని మున్సిపల్ మంత్రి ఫరూక్‌ను, జిల్లా మంత్రి చంద్రమోహన్‌రెడ్డిని సతాయిస్తున్నారు. ఇన్నేళ్లకు నెల్లూరుకు దమ్మున్న కమీషనర్ వచ్చాడనుకుంటే, ఆయన వచ్చిరాక ముందే మళ్లీ సాగనంపాలన్న ప్రయత్నాల వెనుక స్వంత లాభం తప్ప, నేతలకు ప్రజా ప్రయోజనాల ధ్యాస ఇసుమంతైనా లేకపోవడం విచారకరం.

శ్రద్ధాంజలి



మాకు అత్యంత ఆప్తులు
రాయసం శ్యామసుందర్
నాయుడుపేట
3.2.2002 తేది ఆదివారం స్వర్గస్థులైనారు. వారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ, శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.
పెనుబల్లి శంకరయ్య (బావ)
పెనుబల్లి ఇందిరమ్మ (సోదరి)

రు. 200/- కొనుగోలుపై గిఫ్ట్ కూపన్ పొందండి.
హీరోహోండా మోటార్‌సైకిల్‌ను గెలుపొందండి.



డ్రా తేది : 25.2.2002

ఫోన్: 325420
విమల్ జంక్షన్ కావలివీధి నెల్లూరు

లేడీడాక్టర్ కావలెను

నెల్లూరులోని ప్రముఖ ప్రసూతి హాస్పిటల్‌లో పనిచేయుటకు లేడీ డాక్టర్ కావలెను. ఎం.బి.బి.ఎస్., అర్హత కలిగినవారు ఫోన్‌లో సంప్రదించగలరు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారికి నివాస వసతి కల్పించబడును.
వివరాలకు
సెల్ : 98490 48429

కస్తూరిదేవి

2వ పేజీ తొరవ

వ్యక్తులకు అమ్ముకున్నారు. దొన్లో ప్రతి పైవేట్ కాలేజీ లాభాలలో నడుస్తుంటే కస్తూరిదేవి ఆధ్వర్యంలోని కాలేజీ మాత్రం క్రమం తప్పకుండా నష్టాలు ఆర్జించేటట్లు జాగ్రత్తపడుతున్నారు. వున్న ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అప్పులు తీసుకుని వాడుకుంటున్నారు; ఈ చిల్లర భోజనంతో కడుపెట్లా నిండుతుంది. మొత్తం సంస్థనే స్వాహా చేస్తే పోలీదా అని ఆలోచించి పెద్ద పథకం వేశారు కాని దొన్లో పౌర సంఘాలు అప్రమత్తత వల్ల అది సాధ్యం కాలేదు.

గుడిని, గుడిలోని లింగాన్ని దిగ మ్రింగే దురుద్దేశాలతో సంస్థ నిర్వహణ స్వీకరించిన పెద్ద మనుషులకు దేవాలయం వంటి ఈ సంస్థ స్థాపించిన దేవత - పొణకా కనకమ్మ విలువ ఎట్లా అర్థమౌతుంది? వారి నుంచి అది ఆశించడం కూడా వ్యర్థం. తన స్కూల్‌లో తన విగ్రహం పెట్టాలని కనకమ్మగారు ఎప్పుడూ కోరుకోలేదు; ఒకసారి ప్రజల పరం చేసిన తర్వాత దాని నుంచి ఏదీ ఆశించకూడదన్న ఆదర్శంతో జీవితం గడిపిన మహనీయురాలు ఆమె. ఇప్పుడు ఇక్కడ విగ్రహం పెట్టక పోవడం వల్ల ఆమెకు, ఆమె త్యాగ చరిత్రకు జరిగే నష్టం ఏదీ లేదు; కాని తమది ఎంత తక్కువ బుద్ధో, సంకుచిత మనస్తత్వమో పుర ప్రజలు అర్థం చేసుకోవడం కోసం కాబోలు విగ్రహ స్థాపనకు నిరాకరణ తెలిపారు కమిటీ పెద్దలు. అది వారి సంస్కారం.



జాతీయస్థాయిలో ఉత్తమ రాష్ట్ర ఐ.ఎం.ఏ. అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ అశోక్‌ను సన్మానిస్తున్న నెల్లూరు డాక్టర్లు సి.ఆర్. రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, జయచంద్ర, అనిల్‌కుమార్‌రెడ్డి, సత్యనాథ్, వెంకటరమణారెడ్డి, నాగర్, తదితరులు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా విచ్చేసి ప్రసంగిస్తున్న లండన్‌లోని విలియం హార్వే హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ డేవిడ్ జి ర్రగ్‌మన్.

పోలీసు

మొదటి పేజీ కొరవ

విధించాడు ఆ ఎస్‌ఐ. మొత్తం రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలందరిలోను ఆందోళన కల్గించిన ఈ దౌర్జన్య సంఘటనపై సైతం పోలీసు వున్నతాధికారులు, హోం మంత్రి కనీసపాటి స్పందన కూడా చూపడం లేదు. కొన్ని వందల మంది జనం చూస్తుండగా సినిమా తరహాలో జరిగిన ఈ నేరానికి వేరే రుజువులు, సాక్ష్యాలు అవసరం లేదు. ప్రభుత్వ యంత్రాంగానికి చట్టం పట్ల మక్కువ వుంటే తక్షణం ఆ సబ్ ఇన్స్‌పెక్టరుపై కేసు పెట్టి, జైలుకు పంపించడం కంటే మార్గం ఏదీ లేదు. దిన్నిబట్టే అరం చేసుకోవచ్చు రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం పని తీరును. నాయర్ ఆరోపణలకు ఎంతో బలం చేకూర్చింది ఈ ఎస్‌ఐ దుర్మార్గం.

పోలీసు వ్యవస్థ ప్రజా పాలనలో చాలా కీలకమైనది. దానిపై విశ్వాసం వుంటేనే ప్రజలకు ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం నిలుస్తుంది. పోలీసు యంత్రాంగం కిరాయి గూండాల వలె, అధికారపార్టీ నేతలకు కావలి కుక్కల వలె, అవినీతి అక్రమాలకు పెన్నిధి వలె మారిపోతే ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ వుంటుంది? ప్రజాస్వామ్యానికి మనుగడ ఎట్లా లభిస్తుంది? నాయర్ చేసిన ఆరోపణలపై న్యాయ విచారణకు ఆదేశించి, నిజానిజాలు నిగ్గు తేల్చడం ప్రభుత్వ కనీస కర్తవ్యం.

విదేశీపర్యటన

మొదటి పేజీ కొరవ

విమానం ఎక్కినప్పటి నుంచి దిగినంత వరకు ప్రతి పైసా ఖజానా నుంచే వెళ్తుంది. అందులోను చంద్రబాబు పర్యటనలు రాజు షెడలె రవి తేజములెరయగ అన్నట్లు వుంటుంది. తన వెంట పాతిక ముప్పై మంది అధికారులు, మంత్రులు, పాత్రికేయులు, ఫోటోగ్రాఫర్లు తదితర మందిమార్బలం అంతటిని తీసుక వెళ్తాడు ఆయన. ఒక్కొక్క విదేశీ ప్రయాణం ఖర్చు పది పదిహేను కోట్లు దాటుతుంది. జీతాలకే డబ్బులేని రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి ఏటా ఇంత పెద్ద భారం మోపడం ఎందుకోసం, ఎవరి కోసం?

మైసూరా

మొదటి పేజీ కొరవ

నేతలెవరూ ఈ వివాదంలో జోక్యం చేసుకోవడం లేదు. ఇది తమకు సంబంధించిన విషయం కాదన్నట్లు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. అయితే ఈ సంఘటన తర్వాత పిసిసి నేతకు తతిమా రాష్ట్ర పెద్దలకు దూరం పెరిగి పోయింది.

నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

సాహితీవేత్త డాక్టర్ జ్యోతిర్మయి, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసర్ డాక్టర్ పి. సుమతి నరేంద్రలు వై.వి.రెడ్డి సాహిత్య, వ్యక్తిత్వాన్ని వివరిస్తారు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి, జె.వి.రెడ్డి, మద్దాలి మల్లిఖార్జునరావు, డి.వి.రమణయ్య తదితరులు ఈ సభలో పాల్గొంటారని నిర్వాహకులు చెప్పారు.

మరణం

ముత్తకూరు వాసి పెనుబల్లి శంకరయ్య బావమరిది, నాయుడుపేటకు చెందిన ఆర్.శ్యామసుందర్ (62) 3తేది అకాల మరణం చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులున్నారు. వీరి కుటుంబానికి మా సానుభూతి.

Before the District Consumer Disputes Redressal Forum, Nellore

P.P. No. 164/2001 C.D. No. 276/1999

(1) Parvathareddy Suresh, (2) Parvathareddy Rajitha (Petitioner's 1 and 2 being minor rep. by their mother Parvathareddy Rajani)

Petitioners / Complainants

Vs

M/s. Nelfin Financiers, Nellore, rep. by its Mg. Partner Mavillapalli Venkata Subbaiah and others ... Respondents / Respondents

TO (R-1) M/s. Nelfin Financiers, Nellore, rep. by its Mg. Partner M. Venkata Subbaiah, 1st Floor, Dayakar Reddy Buildings, Near District Court Compound, Nellore-3, (R-2) Mavillapalli Venkata Subbaiah, son of Chenchukrishnaiah, No. 31, New SBI colony, Podalakur Road, Nellore-4, (R-3) thummala Chaya Sudhakara Rao, wife of Sudhakar Rao, Flat No. 101, Dwaraka Towers, Tekkemitta, Nellore, (R-4) Mannem Nagamani, wife of Chandrasekhar Rao, 30-602, Lakshminagar, Nellore-2

పై నంబరుగల పిటీషనర్లు మీపై ఫిర్యాదులో పిటీషన్ వేసియున్నందున మీ నోటీసు నిమిత్తం కాయదా 20.2.2002 తేది నాటికి వున్నది. కావున ఆ రోజు ఉదయం 10.30 గంటలకు మీరు గాని లేక మీ తరపున పలీలు గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొని పలేనందు. లేని యెడల మీ పరోక్షమున కేసు తీర్పునందబడును.

కాయదా తేది: 20.2.2002
ఉదయం 10.30 గంటలకు

N. Sreenivasulu Reddy
Advocate for the Petitioners/ Complainants

జమీన్‌రైతు

తెలుగు వార పత్రిక, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగాతోట సెంటర్, నెల్లూరు.

అభిమాన పత్రికతో అందుకోండి అద్భుతకానుక

జమీన్‌రైతు చందాదారులందరికీ నూతన సంవత్సర బహుమతి

జమీన్‌రైతు వారపత్రికకు ఇప్పటివరకు వున్న చందాదారులందరికీ, కొత్తగా చందాదారులుగా చేరే వారికి నూతన సంవత్సర కానుకగా ప్లాస్టిక్స్‌లో ప్రఖ్యాతిగాంచిన **అరిస్టో** కంపెనీవారి **సహేలీ జింబో** ట్రావెలింగ్ బాస్కెట్ రూ.120లు ఖరీదు చేసేది అందజేయబోతున్నాం.

2001 డిసెంబర్ 1 తేది నుంచి 2002 మార్చి 31 తేది లోపల చందాదారులుగా చేరే వారందరికీ ఈ కానుక అందుతుంది.

రూ.150ల చందాతో ఏడాదిపాటు జమీన్‌రైతు

రూ. 150/- =  + 

అదనంగా అంతే విలువకల్గిన అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ఉచితం

మీరు చేయవలసిందల్లా ...

- రూ.150లు చెల్లించి జమీన్‌రైతు చందాదారులుగా చేరండి.
- మీకు గాని, మీరు సూచించిన మీ స్నేహితులు, బంధువులకు కాని వారు దేశంలోని ఏ నగరంలో వున్నాసరే వారం వారం జమీన్‌రైతు సరఫరా జరుగుతుంది.
- అదనంగా రూ.120లు విలువ గల అరిస్టో కంపెనీవారి సహేలీ జింబో ట్రావెలింగ్ బాస్కెట్ కానుకగా అందజేయబడుతుంది! అంటే మీరుచెల్లించే చందామొత్తం మీకు తిరిగి వచ్చేస్తుందన్నమాట, పత్రిక ఉచితమని అర్థం!
- 1.12.2001 నుంచి 31.3.2002 మధ్య చందాదారులుగా చేరే కొత్తవారికి, రెన్యువల్ చేసుకొనే పాత చందాదారులకు కూడా కానుకలు అందజేయబడుతాయి.
- తమ బంధువులు, స్నేహితుల కోసం ఒకరు ఎన్ని చందాలైనా చెల్లించవచ్చు, వారందరికీ పత్రిక పంపుతాము. కానుకా అందజేస్తాం! ఇతర నగరాలు, రాష్ట్రాలలో వుండే వారికి పత్రిక పోస్ట్ ఖర్చులు కూడా మేమే భరిస్తాం!
- చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి, ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు. చెక్కుల ద్వారా చందా చెల్లించేవారు బ్యాంకు కమీషన్ రూ.40లు అదనంగా చెల్లించాలి.

సాహసోపేత వాస్తవ వార్తాచిత్రిక జమీన్‌రైతు పత్రిక


నైరుతిలో పిల్లర్ వల్ల అగాధం!

* ఏ ముహూర్తాన జల్లు ప్రారంభించావోగాని ప్రారంభంలో మావారు, ఇప్పుడు మా మామగారు పోయారు. నైరుతి పిల్లర్ పోము. దయచేసి మా కష్టాలను బాపండి?

జి.పిాలక్ష్మి బెంగుళూరు

అమ్మా! 20పిజీల ఉత్తరాన్ని చదివాను. ప్లాను చూశాను. స్థలానికి నైరుతిలో వేసిన పిల్లర్ వల్ల 'అగాధం' ఏర్పడింది. ఇంటి లోపలి నైరుతి మెట్లు పిల్లర్ వల్ల వాస్తు దోషం ఏర్పడింది. ఈశాన్యం స్నానపు గది, దక్షిణ యమస్థానానికి ఊపిరులు పోసింది. అందువల్ల మీ ఇంట్లో ఇలా జరిగాయి. అంచేత ఈ దోషాలన్నింటిని సరిచేసుకోండి.

* అన్నయ్యా! మీరు సూచించిన వాస్తులోపాల్ని సరిచేయగానే, మా



ఉత్తమ సేవలకుగాను కలెక్టర్ అనంతరాము నుంచి రిపబ్లిక్‌డే పేరేడ్‌లో ప్రశంసాపత్రాన్ని అందుకొంటున్న జడ్పీలో జూనియర్ అసిస్టెంట్ కె. కృపాకర్‌రావు, చిత్రంలో సిఇవో వెంకటేశ్వర్లు కూడ వున్నారు.

ఆయన కాళ్లు చేతులు తిరిగి వచ్చాయి. ఈ చర్మాన్ని చెప్పులు కుట్టి...?

పి.అన్నపూర్ణ మాచవరం

అమ్మా! అంత పెద్ద మాటల పసరం లేదు. 'లోకాసమస్తా సుఖినో భవంతు' అన్నదే వాస్తు ధ్యేయం. మీ అభిమానానికి కృతజ్ఞతలు.

* వాస్తు లోపాల్ని సరిచేసుకొన్నాక 'ఏకం ఇతిః దేవానాం' అన్న మీ సూక్తిని అక్షరాలా పాటించాము. ఇప్పుడు పరిస్థితులు కుదుట పడ్డాయి.

బి.వి.కృష్ణమూర్తి పెదపుత్తేడు

గ్రహ దోషాలు, వాస్తు దోషాలూ సరిచేసుకొన్నాక, ఇక కావలసింది భగవంతుడి అనుగ్రహం. భగవంతుడు ఒకడే అయినప్పుడు ఏ దేవుణ్ణి ప్రార్థించాలన్న సందిగ్ధం అనవసరం కదా కృష్ణమూర్తి గారూ!

* తూర్పు ద్వారాన్ని మూసివేసిన తర్వాత పరిస్థితులు తారుమారయ్యాయి. అందువల్ల ఈ ఉత్తరం రాస్తున్నా?

ఎం.లక్ష్మీప్రసూన కోట

వాస్తులో ఆ, ఆ లు సైతం తెలియని వ్యక్తికి వాస్తు చూపించి ఉంటారు. అందుకే ఇలా జరిగింది. తూర్పు శుభప్రదం. ఇంద్రస్థాన స్థావరం. అవకాశం వుండి తూర్పు ద్వారాన్ని తెరవకపోవడం మహాదోషం.

* రెండు ఉత్తరాలు రాశాను. మీరు జమీన్‌రైతులో సమాధానమివ్వలేదు.

వి.వెంకటరమణయ్య సూళ్లూరుపేట

అయ్యా! మీ ఉత్తరం ఒకటే అందింది. ఉత్తరాలు తాకిడి వల్ల మీ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి రెండు, మూడు వారాలు పడుతుంది. అప్పటికి 'అత్యవసరం' ఉత్తరాలకు వెంటవెంటనే సమాధానం ఇస్తూనే వున్నాను.

* మా ఫ్యాక్టరీని ఎందరికో వాస్తు విషయమై చూపించాను. మా పరిస్థితులు ఏ మాత్రం మారలేదు?

పర్వతనేని దశరథరెడ్డి కుల్లూరు

మీ ప్లాను చూశాను. మంచి డాక్టరును, మంచి పుస్తకాన్ని ఎంపిక చేసుకున్నట్లు మంచి వాస్తు శాస్త్రజ్ఞుడ్ని మీరు ఎంపిక చేసుకోవాలి. నైరుతి, ఆగ్నేయ దోషాలు చాలా వున్నాయి. ఒక్కసారి వ్యక్తిగతంగా కలవండి.

* తిరుమలలో వాస్తు దోషాలు లేవనా మీ అభిప్రాయం?

సి.వి.కె.మూర్తి తిరుపతి

నా వ్యాసాన్ని మళ్లీ ఒకసారి శ్రద్ధగా చదవండి. దోషాలున్నాయి. అయితే ఈశాన్యపు కోనేరు శ్రీనివాసుణ్ణి రారాజును చేసిందని రాశాను.

* మయసభ వాస్తు లోపం పాండవుల క్షీణతకు కారణమయిందన్నట్లుగా ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు?

ఎల్లా శ్రీనివాసులు కాంజీవరం

మయసభ వాస్తు లోపాలు మయుడివి కావు. ఈ కాలంలో కూడా మేం చెప్పిన వాస్తును ప్రక్కకు బెట్టి సొంత తెలివిని ఉపయోగిస్తున్నారు చాలా మంది. అప్పుడూ అలాగే జరిగి వుంటుంది.

* ఇంటికి నాభి, ఇంతికి 'భ్రూనాడి' అంటారు ఏమిటవి?

వై.ఎస్.మృణాళిని లేగుంటపాడు

ఇంటికి నాభి స్థానం 'మధ్య స్థానం'. ఈ స్థానానికి చుట్టుప్రక్కల వాస్తు దోషాలు లేకుండా జాగ్రత్తపడాలి. అలాగే స్త్రీకి ప్రాణపదం 'భ్రూనాడి' - భ్రూ అంటే నుదురు, నాసలు మధ్యస్థానం. అందువల్ల ఆ స్థానంలో తిలకాన్నుంచాలి.

బొట్టు ముఖానికి 'వర్చస్సు' నిస్తుంది. తిలకం ధరించిన ఇంతి 'సువర్చల' అవుతుంది. ఇంకా బొట్టు ధరించడం వల్ల లాభాలనేకం వున్నాయి.

* డిశంబరు 14తేది జమీన్‌రైతులో మీరు బైబిల్ పాత నిబంధనల్లోని 13, 14, 15 వాస్తు విషయాలు వివరించారని రాశారు. పాత నిబంధనల్లో ఏ గ్రంథంలో ఈ విషయాలున్నాయో తెలుప ప్రార్థన?

డి.సి.సిద్ధేశ్వర్లు నెల్లూరు

భగవద్గీతను ఎన్ని సంస్థలు ప్రచురించినా అంశాలు మారవు. అలాగే బైబిలు విషయం కూడా. మీ కవి పరిశీలించే ఓపిక లేనట్లుంది. అందువల్ల నేనే చెబుతాను. వచనం 13: ఆయన నీ గుమ్ములు గడియలు బలపరచివున్నాడు! వచనం 14: నీ సరిహద్దులలో సమాధానము కలుగ జేయువాడు ఆయనే! వచనం 15: భూమికి ఆజ్ఞ యిచ్చువాడు ఆయనే! వాస్తు క్రీ.పూ. 3000 సంవత్సరాల నాటిది. దయచేసి మీరు గమనించాలి.

* వాస్తు గవర్నమెంటు కాలనీలకు కూడా వర్తిస్తుందా?

ముచ్చర్ల రజనీ కప్పరాళ్లతిప్ప

కాలనీలకైనా, అపార్టుమెంట్‌లకైనా వర్తిస్తుంది.

కొమ్మి

5వ పేజీ కొరవ

మంత్రాంగం చేస్తున్నట్లు తెలిసింది. కలెక్టర్ ఇన్‌ఛార్జిగా వున్న రీకోలోనే ఇంత ఘోరం జరగడం క్షమించరాని విషయం. దీనికి కారకులను పట్టుకొని తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కలెక్టర్ మీదే వుంది.

గురుకుల విద్యార్థిని మరణం వెనుక మిస్టరీ

రక్కిలి గురుకుల జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదివే విద్యార్థిని తోగూరు నాగరత్నమ్మ (17) ఆత్మహత్య వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అనుమానాలన్నింటికి ప్రిన్సిపల్ వైఖరే కారణం కావడం ఇక్కడ చర్చనీయాంశమయ్యింది.



పంచతంత్రంలో ప్రపంచతంత్రం పుస్తక రచయిత డాక్టర్ రామకృష్ణప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న జెవి.రెడ్డి, స్వయంపాకుల శ్రీనివాసులు, చక్కిరాల శ్రీనివాసులు, కె.ఎస్. రామానుజాచార్యులు, గోసుకొండ వెంకటసుబ్బయ్య

ఈ కేసు వ్యవహారంలో పోలీసు శాఖలో విపరీత మైన పలుకుబడి వున్న సాయి కాంట్రాక్టర్ గంగాప్రసాద్ కలగజేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈయనకు ప్రిన్సిపల్ భర్తకు మంచి స్నేహ సంబంధాలు వున్నాయట. సహజంగా బాలికలుండే గురుకుల పాఠశాలలో రాత్రి 11 గంటల ప్రాంతంలో హాజరు తీసుకొంటారు. జనవరి 31తేది రాత్రి ఈ విధంగా చేసినప్పుడు నాగరత్నమ్మ కనపడలేదు. హాస్టల్ పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టగా లేబరేటరీ గది కిటికీకమ్ములకు రిబ్బన్‌తో ఉరి వేసుకొన్న బాలిక శవం వేలాడుతుండుందని పోలీసులు చెబుతున్నారు. ఏ మాత్రం ఎత్తులేని కిటికీకి రిబ్బన్‌తో ఏ విధంగా వురివేసుకోగలరు? బాలిక శవం హాస్టల్‌లోనే వుంటే వుదయం ప్రిన్సిపల్ బాలిక కనపడడం లేదని రిపోర్టు ఇచ్చి, మళ్లీ మరొక పోలీసుల సలహాపై శవం వుందని మళ్లీ ఫిర్యాదిచ్చినట్లు తెలిసింది. దీనివల్ల గురుకుల విద్యార్థినులు, నాగరత్నమ్మ శవం వద్దే శుక్రవారం మధ్యాహ్నం 2గంటల వరకు నిలబడి వుండాల్సి వచ్చింది. పోలీసులు విద్యార్థినులను ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరుపకుండానే, చదువులో వెనుకబడి ఆ కారణంగా బాలిక ఆత్మహత్య చేసుకొందని ప్రకటించారు. కాని బాలిక డైరీలో ప్రేమ వ్యవహారం ప్రస్తావన వుంది. ప్రస్తుతం ఆ కుర్రాడికి వివాహం కూడా జరిగిపోయి వుండడం గమనార్హం. హత్య జరిగిన తర్వాత గురుకులంలోకి విలేఖరులను సైతం పోలీసులు, ప్రిన్సిపల్ అనుమతించక పోవడం లేనిపోని అనుమానాలకు దారితీస్తోంది. ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరిపితే బాలిక మరణానికి అసలు కారణాలు వెలికి వస్తాయి. ఈ కేసు విషయం ఎస్పీ శ్రీనివాసరెడ్డిని సైతం గూడూరు డిఎస్పీ జనార్దన్ ప్రక్క త్రోవ పట్టించినట్లు వినికిడి.

నాణ్యత

5వ పేజీ కొరవ

మంత్రి చెప్పారు. త్వరలోనే మార్కెటింగ్ కమిటీల ద్వారానే రైతులకు నాణ్యమైన పురుగుల మందులు, కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులోకి తెస్తామన్నారు. మార్కెటింగ్ కమిటీలను రైతులు పూర్తిస్థాయిలో వినియోగించుకొన్నప్పుడే రైతు బంధు పథకం అమలు జరుగుతుందన్నారు. రైతులను దళారుల బారినుంచి రక్షించేందుకు కొన్ని కఠినమైన నిర్ణయాలు శాఖాపరంగా చేపడుతున్నామన్నారు.

ఓర్వలేక

5వ పేజీ కొరవ

గురువుగా తాను చింతిస్తున్నానన్నారు. చెంచలబాబుపై మార్కెటింగ్ మంత్రి దామంచర్ల ఆంజనేయులు పూర్తిస్థాయిలో ధ్వజమెత్తారు. పనికి ఆహార పథకం వల్ల గ్రామాలలో చక్కగా పనులు జరుగుతుంటే చూసి సహించలేక జడ్పీ ఛైర్మన్ పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. ఛైర్మన్ తన వైఖరి మార్చుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎమ్పీ కరణం బలరాం మాట్లాడుతూ, జడ్పీ ఛైర్మన్ స్థాయి మరచిపోయి ప్రవర్తిస్తున్నాడని, చేసింది మంచిపని కాకపోగా, పత్రికల ద్వారా ఆ పని చేసింది తానేనని ప్రకటించడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.

ఈ నాయకులు జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ మీద ఇంతగా మండిపడడానికి కారణం ఏమిటంటే గతవారం దుత్తలూరు మండలం రాచవారిపల్లెలో పనికి ఆహార పథకం బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుంటే పోలీసులకు సమాచారం అందించి పట్టించడమే కారణమని తెలుస్తోంది.

పనికి ఆహారం పనులపై విజిలెన్సు తనిఖీలు

తోటపల్లి గూడూరు మండలంలో జరుగుతున్న పనికి ఆహార పథకం పనులపై విజిలెన్సు ఇంజనీర్లు గంగాధర్, మురళి బుధవారం తనిఖీలు నిర్వహించారు. పేడూరు, వరకవిపూడి, పాపిరెడ్డిపాళెం, మాచర్లవారిపాళెం డ్రెయిన్ల తోపాటు గుండ్లపాళెం, కృష్ణాపట్నం, ఇసుక కాల్వ పనులను తాము పరిశీలించినట్లు ఈ అధికారులు విలేఖర్లకు చెప్పారు. ఇటీవల కోవెరపాళెం - పాపిరెడ్డిపాళెం డ్రెయిన్‌ను ప్రపంచ బ్యాంకు నిధులతో కొంత పనిని పూర్తిచేయగా, తిరిగి అదే పనిని పనికి ఆహార పథకం క్రింద చేపట్టడం విమర్శలకు దారితీసింది. పనికి ఆహారం అనే పని క్రింద కాల్వల మరమ్మత్తులు, ఇతర పనుల క్రింద అధికార్లు తలూపవలసి రావడంతో కాంట్రాక్టర్లు, డీలర్లు అందినంతవరకు బియ్యం బొక్కేస్తున్నారు. నియమ నిబంధనలు పాటించక పోవడంతో దొరికిన వాడికి, దొరికినంత చందాన మెక్కేస్తున్నారు. ఇసుకతో రోడ్లు తూతూ మంత్రంగా వేస్తున్నారు. కాల్వల్లో తూటాకులు పెరకడంతో సరిపెట్టేస్తున్నారు. గట్లు తెగనరకడంతో సన్నకారు రైతులు హడలెత్తి పోతున్నారు.

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
26-1-100/4, 4వలైన్,
గాయత్రినగర్, నెల్లూరు-524 004

ఆ ఒక్కటి! అడక్కు!!

ఆడవాళ్ల కొలతలు చెబితే మగవాళ్లు మూర్ఛపోతారు. అందువల్ల మా కొలతలు అడగకుండా వుండటమే ఉత్తమమని యుక్తాముఖి చెబుతోంది.

యుక్తా ముక్తాయింపు

బాలీవుడ్‌లో ప్రస్తుతమున్న హీరోయిన్లలో అందరికంటే పొడుగరి యుక్తాముఖి. ఆమెను మీ పొడుగెంత అంటే నవ్వేస్తుంది. ఆడవాళ్ల వయసు అడగకూడదనేదానికి పొడుగును అడగకూడదనే విషయాన్ని కూడా జోడించుకోమంది. అదేంటి సినిమా, ఫ్యాషన్, మోడలింగ్ రంగాల్లో వున్న నటీమణులు ఎటువంటి సంకోచం లేకుండా తమ ఇతర కొలతలన్నీ చెప్తుంతగా మీరేంటి ఇలా హైటెంతో చెప్పడానికి సంకోచిస్తున్నారంటే, గడుసు సమాధానమే చెప్పింది. వైటల్ స్పాట్ పేరుతో మేం చెప్పే కొలతలివీ మగవాళ్లకు వుండవు. కాబట్టి మేం చెప్పే కొలతలతో పోటీ పడలేరు. ఆడవాళ్ల పొడవుల గూర్చి చెబితే మీ మగమహారాజులంతా మా ముందు బోన్సాయిల్లా అయిపోతారంది. మీకు జోడీగా నటించడానికి సరిపడే హీరోలు దొరకడం కష్టం కావడం లేదా? అంటే ఆ సమస్యేమీ లేదులెండి. సుస్మితాసేన్, శిల్పాశెట్టిలు సైతం మంచి పొడగరులే. అయినా, వాళ్లకు హీరోల కొరత ఏమీ లేదు. మరి నా విషయంలో ఆ సమస్య ఎందుకొస్తుందంటుంది.

లారా! దారేవేరు!!

అందాల రాణులుగా కిరీటాలు పెట్టించుకొన్న వారికి సినిమా అవకాశాలు వెతుక్కొంటూ వస్తాయి. లారాదత్తాకు ఎందువల్లో ఈ అవకాశం ఆలస్యంగానే వచ్చింది. హిందీ సినిమాలో నటించకుండానే ఆమె తమిళ చిత్రం 'అరసాట్చి'లో నటిస్తుందామె. తమిళ చిత్రంలో ఎందుకు నటిస్తున్నారంటే నా లక్ష్యాలు వేరు, నా జీవన విధానం వేరంది. బాలీవుడ్‌లో పనిచేయడమంటే సినిమాలనే తింటూ, వాటినే తాగుతూ బతికెయ్యాలి. సినిమా తప్ప మరో ప్రపంచం వుందన్న విషయాన్ని మనం మర్చిపోవాలి. కాని, నేను అటువంటి జీవితాన్ని కోరుకోవడం లేదు. నా లక్ష్యాలు బాలీవుడ్ కన్నా ఉన్నతమైనవి. నేను ఓ విదేశీ చిత్రంలోనూ నటిస్తున్నాను. హాలీవుడ్ అంటే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు పూర్తిగా భిన్నంగా వుండే రంగం అది. అక్కడి సినిమాల్లో శరీర ప్రదర్శన, చుంబన దృశ్యాలు ఎక్కువగా వుంటాయి. నటించడం విషయంలో అక్కడి చిత్రాల్లో తక్కువ దుస్తులతో కనిపించాల్సి వస్తే నేను పెద్దగా ఆలోచించను ఎందుకంటే సినిమా చూసుంటే మన కళ ముందు ఆ పాత్రే తప్ప లారా కనిపించదు. అదే ఓ భారతీయ చిత్రంలో అలా నటించాల్సి వస్తే అది నాకు అభ్యంతరం. ఎందుకంటే నేను నటించిన అలాంటి సన్నివేశాలను నా తల్లితండ్రులతో కలసి థియేటర్‌లో ఎలా చూడగలను. అందుకే కాస్త మనోవేదన ప్రారంభమయ్యింది. అయినా అంతర్జాతీయ కీర్తి రావాలంటే కొన్నింటిని వదలుకోక తప్పదని స్పష్టం చేసింది.

హైదరాబాద్ సినిమా వార్తలు

సిమ్రాన్‌కు 'రజనీ' భజన


సిమ్రాన్ గ్లామర్ పాత్రలకే సరిపోతుందన్న మార్కు పడిపోయింది. అటువంటిది సిమ్రాన్, కమల్ హసన్ సరసన నటించిన పమ్మల్ కె. సంబంధం (బ్రహ్మచారి) తమిళంలో విడుదలై విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. దీని ప్రీమియర్ షోకు హాజరైన సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ చిత్రంలో సిమ్రాన్ పెర్‌ఫార్మెన్స్ కమల్‌తో సమానంగా వుం

సరసన నటించే అవకాశం వచ్చేనా?

దీనిని ప్రశంసించారట. ఈ ప్రశంసకు సిమ్రాన్ ఉబ్బితబ్బిబ్బై పోయింది. ఇక రజనీకాంత్ తీసే తదుపరి చిత్రంలో తనను తప్పకుండా హీరోయిన్‌గా ఎంపిక చేస్తారని ఊహలోకాల్లో తేలిపోతోంది. మరి ఈ విషయం ఎంత వరకు కార్యరూపం దాల్చుతుందో వేచి చూడాలి మరి?

మంచి చిత్రాలే ఎంచుకొంటున్నాను

తనకు సినిమా అవకాశాలు తగ్గాయన్న విషయాన్ని హీరోయిన్ రంభ ఒప్పుకోవడం లేదు. నేనీమధ్య తమిళ చిత్రాలపై దృష్టి కేంద్రీకరించాను. 'కుంకుమబొట్టు గొండర్' తమిళ చిత్రంలో నటించాక అందరూ నన్ను ఫ్యామిలీ టైప్ రోల్స్ చేయమంటున్నారు. అందుకే పాత్రల ఎంపిక విషయంలో సెలక్టివ్‌గా వుంటున్నాను. గ్లామర్ క్యారక్టర్స్‌కే అవకాశం రావడంతో నేను ఒప్పుకోవడం లేదు. దీంతో తక్కువ సినిమాల్లో కనిపిస్తున్నాను. ఈ లోపల రంభకు అవకాశాలు తగ్గాయని కొందరు ప్రచారం మొదలెట్టారని వాపోయింది. రంభ స్వంతంగా తీస్తున్న త్రీ రోజస్ చిత్రం గూర్చి అడిగితే... ఇది ముగ్గురమ్మాయిల జీవిత కథ. నేను లైలా, జ్యోతిక పోటిపడి నటించాం. ఏమైన సినిమా తీయడం కష్టం. దిగిన తర్వాత కాని దాని లోతు తెలియలేదని వాపోయిందామె.



ఆనందం చిత్రంలో వెండితెరపై వెల్లుతున్న నెల్లూరీయుడు ఆకాష్

చీరకట్టుకోనివ్వండి

వందకుపైగా తెలుగు, తమిళ, కన్నడ బాషా చిత్రాల్లో వ్యాంప్ పాత్రలు పోషించి ఎందరో అభిమానులను సంపాదించుకొన్న అల్ఫాన్సా, తనకు చీరకట్టుకొనే అవకాశం ఉన్న పాత్రలు ఇమ్మని వేడుకుంటోంది. ఈ మధ్యే అల్ఫాన్సా తానుండే అపార్ట్‌మెంట్ పైభాగం నుంచి చీరలు ఊతంగా చేసుకొని క్రిందకు దిగి ప్రియుడితో కలసి పారిపోయి పెళ్లి చేసుకొన్న విషయం పాఠకులకు విదితమే. అయినా అల్ఫాన్సాకు డిమాండ్ తగ్గలేదు. ప్రస్తుతం తమిళం, తెలుగు, కన్నడంలో కలిపి పది చిత్రాల్లో నటిస్తుందామె. తన కొత్త జీవితాన్ని గూర్చి అడిగితే సజావుగా సాగుతుందని చెప్పింది. ఇంకా ఎన్నాళ్లు ఈ పాత్రలు పోషించాలి. తలనిండా పూ[illegible]కొని, నిండుగా చీరకట్టుకొని తెరమీద కన్పించే పాత్రను ఎవరైనా ఇస్తే పారితోషికం సైతం తగ్గించుకొని నటిస్తానంటుంది.

బాయ్‌ఫ్రెండ్ సహజమే!

అమ్మాయికి బాయ్ ఫ్రెండ్స్, అబ్బాయికి గాళ్ ఫ్రెండ్ వుండడంలో తప్పులేదంటుంది బిపాషాబసు. నా బాయ్ ఫ్రెండ్ పేరు డినో. కొంత మంది వాళ్ల బాయ్‌ఫ్రెండ్స్‌ను ఎవరి కంటా పడకుండా దాచిపెడుతుంటారు. కాని నా మటుకు నేను డినో విషయంలో కొంచెం కూడా సిగ్గుపడడం లేదు. అందుకే అందరికీ అతని గూర్చి చెబుతూ వుంటానంది. ఎంతైనా గడుసు పిండమే

అల్ఫాన్సా వినతి

ఈ బెంగాలీ పాప.

ఆడవాళ్లకు అందమంతా నడుములోనే వుంది

ఆడవాళ్లకు సన్నని నడుముంటే ఆ అందమే వేరంటుంది నరసింహ నాయుడు ఫేం ప్రీతిజింగ్యాని. ఈ విషయమై మాట్లాడుతూ బరువు పెరిగేకొద్ది నడుము నాజూకు తనంపోయి మోటుగా కనిపిస్తారు. ముఖ్యంగా చీరకట్టుకొన్నప్పుడు నడుములావుగా వుంటే చూడ్డానికి ఏ మాత్రం బాగోదు. స్త్రీలకు నడుము అనేది వుండ వుండనట్లుగా వుంటేనే బాగుంటుంది. మంచి ఆహారం, తగినంత ఎక్సర్‌సైజ్ వుంటే ఏ స్త్రీ అయినా తన నడుమును నాజూగ్గా వుంచుకోగలుగుతుందని సలహా యిచ్చింది.

విచిత్ర సినిమా

తమిళ చిత్రం సేతులో అత్యద్భుతంగా నటించి అందరి మన్ననలు పొందిన విక్రమ్ ప్రస్తుతం నటిస్తున్న 'కాశి' చిత్రం చెన్నై సినీ వర్గాల్లో చర్చనీయాంశమయ్యింది. ఈ సినిమా హీరో కాశి గుడ్డివాడు. ఆయన సరసన నటించే హీరోయిన్ కావేరి ఈ చిత్రంలో మూగది. విక్రమ్ అమ్మ వడివుక్కరసి అస్తమా పేషెంట్. తండ్రి వినుచక్రవర్తికి పక్షవాతం. అన్నయ్య క్యారెక్టర్ తాగుబోతు. అత్త విధవరాలు. ఈ సినిమాలో విక్రమ్ కుటుంబ సభ్యులు ఇలా వుంటే చివరికి అతని ఫ్రెండ్ కూడా కుంటివాడు. అన్ని పాత్రలు లోపాలవిపెట్టి

తొరవ 11వ పేజీలో

"ఓ చినదాన" భలే నవ్వించావే!

ముళ్లపూడి బ్రహ్మానందం నిర్మాతగా రూపురేఖలు దిద్దుకున్న 'ఓ చినదాన' సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే ఇ.సత్తిబాబు వ్రాసి, దర్శకత్వం వహించాడు. కథ ప్రేమఒడిలో ఒళ్లు విరుచుకుంటూ హాయిగా సాగుతుంది. హాస్యాన్ని జంట చేసుకొని వినోదాన్ని విరబూయిస్తుంది. మరుమల్లెల పరిమళాలను ఆనందంగా విరజిమ్ముతుంది. నాటకీయమైన విశేషాలు బాగా విస్తరించటంతో కథా గమనం వేగంగా సాగుతుంది. ప్రతిపాత్ర ప్రతి దృశ్యము హాస్యరసాన్ని రంగరించుకొని ఆకట్టుకొంటాయి. కనువిందు చేస్తాయి. హాస్యం బాగా పండించాలన్న ఉద్దేశ్యంతో హాస్యగాళ్లయిన కోట శ్రీనివాసరావు, బ్రహ్మానందం, ఆలీ, బాబూమోహన్, భరణి, ఎం.ఎస్.నారాయణ, కోవై సరళలను పోగుచేసి దర్శకుడు వాడుకున్నాడు. చాలా వరకు మేలు రకం హాస్యం అందించాడు. దర్శకుని నమ్మకాన్ని హాస్యనటులు వమ్ము చేయలేదు. హాస్య చిత్రానికి ఉండాల్సిన లక్షణాలన్నిటినీ ఈ చిత్రంలో దర్శకుడు సలక్షణంగా తీర్చాడు. అంతే కాదు ప్రేమలోని అనుభూతుల్ని, అనుభవాల్ని వాటి పర్యవసానాల్ని స్పష్టంగా చూపాడు.

కథ ముఖ్యపాత్రలైన దివ్య (శ్రుతిరాజ్) దివ్య చెల్లెలు (గజలా) నరసింహ (శ్రీకాంత్) రాజు (రాజు)ల మీద నడుస్తుంది. రాజా, గజలా



ప్రేమించుకుంటారు. పెళ్లి చేసుకోదలుస్తారు. పెద్దదాని దివ్య పెళ్లి అయితే కాని చిన్నదాని గజలా పెళ్లి జరగదాడని పెద్దలు పట్టుబట్టారు. దివ్య చిన్నతనంలో రాజీవ్‌ను ప్రేమించింది. అతను వున్నట్టుండి అదృశ్యం కావటంతో దివ్య తన పెళ్లిని వాయిదావేస్తూ వస్తుంది. ఎలాగైనా దివ్య పెళ్లి జరిపించాలని రాజా ప్రయత్నిస్తాడు. దొంగతనాలతో బతుకుతున్న నరసింహ, హైదరాబాద్ (బ్రహ్మానందం) అనే మరో దొంగతో కలసి ఒకరాత్రి రాజా ప్రక్కింట్లో దొంగతనం చేస్తాడు. దివ్యను పెళ్లి చేసుకొనే ప్రయత్నం చెయ్యమని నరసింహాన్ని ప్రోత్సహిస్తూ వుంటాడు రాజా. కాని అందుకు నరసింహ అంగీకరించడు. తన ప్రక్కింట్లో జరిగిన దొంగతనం తెలుసుకున్న రాజా, నరసింహాన్ని బ్లాక్ మెయిల్ చేస్తాడు. దివ్యను పెళ్లి చేసుకునే ప్రయత్నం చేయకపోతే నిన్ను పోలీసులకు దొంగతనం కేసులో పట్టిస్తానని రాజా, నరసింహను బెదిరిస్తాడు. దాంతో నరసింహ రంగంలోకి దిగి, దివ్యవద్దకు పోయి చిన్ననాడు నువ్వు ప్రేమించిన రాజీవ్ నేనేనని చెప్పి 'దిందింతార తాయిలాలు పంచుకున్న ఆ రోజు మర్చిపోతానా' అంటూ పాటపాడి చిన్నప్పటి రోజులు గుర్తు చేసి నమ్మిస్తాడు. వలలో వేసుకుంటాడు. ఉన్నట్టుండి అసలు రాజీవ్ దిగబడతాడు.

తొరవ 11వ పేజీలో

వారఫలాలు

9.2.2002తేది నుండి 15.2.2002తేది వరకు వృషభంలో శని; మిథునంలో గురు, రాహువులు; ధనుస్సులో కేతువు; మకరంలో రవి, బుధులు; కుంభంలో నుండి శుక్రునితోపాటు 13తేది నుండి రవి; మీనంలో కుజుడు; ధనుర్మకర, కుంభ, మీనాలలో చంద్రుడు



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)

ఆర్థికస్థితి బాగుంటుంది ఆదాయం పెరుగుతుంది. బాకీలు కొన్ని పరిష్కారాలు చేయడం, అనుకున్న పనులు సక్రమంగా జరగడం ఉంటుంది. ఆరోగ్య లోపం ఉంటుంది. కుటుంబ సభ్యులతో విభేదాలు, చిన్న చిన్న తగాదాలుంటాయి. ఉద్యోగులకు విధి నిర్వహణ బాగానే ఉంటుంది. అధికారుల సహకారం వుంటుంది. ప్రయాణాలు తటస్థపడవచ్చు. కొత్త వస్తువులు కొనడం, రాజకీయ వర్గాలకు పలుకుబడి, ప్రాబల్యం పెరగడం ఉంటుంది. విద్యాప్రగతి సామాన్యం.



వృషభం

(కృత్తిక2,3,4పాదాలు, రోహిణి, మృగశీర్ష 1,2పాదాలు)

ఈ రాశి వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థికస్థితి పెరుగుతుంది. కొన్ని శ్వాసకోశ, ఉదర రుగ్మతలు, కుటుంబ సమస్యలు ఉంటాయి. అప్పుల పరిష్కారాలు జరగవచ్చును. కొత్త రుణాలుగాని, వస్తు, వాహనాలు కొనడంగాని జరుగుతుంది. విధి నిర్వహణ బాగానే ఉంటుంది. అధికార వర్గ సహకారం, పలుకుబడి చక్కగా వుంటుంది. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చును.



మిథునం

మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

అనుకున్నంత ఆదాయం ఉండదు. కాని ఆర్థికంగా పెద్ద ప్రమాదాలేమీ వుండవు. అప్పుల సంబంధమైన పత్తిత ఉంటుంది. బంధుమిత్రులు సహాయపతి పనులు చేస్తారు. కుటుంబ సభ్యుల సహకారం బాగుంటుంది. సమస్యలను ఎదుర్కొనే ధైర్యముంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికంగా కొద్దిపాటి ఇబ్బందులుంటాయి. సామాన్య ఆదాయానికి లోపం రాదు. కుటుంబ, అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. అనుకోని ఖర్చులు, ఆతిథ్యాలు పైనబడగలవు. రాజకీయ, సాంస్కృతిక వర్గాల వారికి చిక్కులు తప్పవు. ఉద్యోగులు బాధ్యతల నిర్వహణలో జాగ్రత్తపడాలి. అధికారవర్గ బాధితులు కాగలిగే సూచనలున్నాయి.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థిక లావాదేవీలలో ప్రయోజన ఫలితాలుంటాయి. అనుకున్న పనులు తలపెట్టిన ఆలోచనలు అనుకూలిస్తాయి. లాభాల బాటలో మీ ప్రయత్నాలుంటాయి. రుణాలు లభించడం, బంధుమిత్రుల తోడ్పాటు పొందటం, శుభకార్య ప్రయత్నాలు జరపడం ఉంటుంది. ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు రావచ్చును. విద్యార్థులకు ప్రగతి బాగుంటురిది.



కన్య

ఉత్తర 2,3,4పాదాలు, హస్త,చిత్త 2పాదాలు

వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాల వారికి ఆర్థికస్థితి, ఒడుదుడుకులుగా ఉంటుంది. శ్రమకు తగ్గ ఫలితం ఉండదు. కుటుంబ సమస్యలు కలుగుతాయి. జాగ్రత్తగా నడుచుకోవాలి. ఉద్యోగపరంగా ఇతరులతో విభేదాలు రావచ్చును. కాని అధికార వర్గ సహకారం బాగుంటుంది. ఇతరులకు సహాయపడ తారీగాని మీ పనులు మాత్రం ఆలస్యం కాకతప్పదు. విద్యాప్రగతి బాగుంటుంది. అనుకోని వస్తు లాభం, ప్రముఖుల పరిచయాలు, కుత్సితులతో తగాదాలు,

పంచాంగం

శుక్ర మౌఢ్యమి ఫిబ్రవరి 20తేది వరకున్నది. ముహూర్తాలు లేవు.

ఫిబ్రవరి తిథులు

పుష్యబహుళ

తేది9శని ద్వాదశి ఉ 9.00గం.వ
తేది10ఆది త్రయోదశి ఉ9.30గం.వ
తేది11సోమ చతుర్దశి ఉ10.35గం.వ
తేది12మంగళ అమావాస్య ప12.00

మాఘ శుద్ధ

తేది13బుధ పాడ్యమి ప1.50గం.వ
తేది14గురు విదియ ప3.55గం.వ
తేది15శుక్ర తదియ సా6.05గం.వ

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.పి.

స్వల్ప వస్తు నష్టం ఉంటుంది. రాజకీయ వర్గాలకు పోటీ బాగుంటుంది. శుభకార్య ప్రస్తావన వుంటుంది.



తుల

చిత్ర 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థిక పరిస్థితిలో పెద్ద హెచ్చు లుండవు. ఆదాయం ఆశించినంత ఉండదు. శ్రమకు తగ్గ ఫలితం రాదు. కొద్దిగానైనా అప్పులు తప్పవు. ఉద్యోగులకు పనులు సాఫీగా సాగుతాయి. అధికార వ్యక్తుల అండదండలు పొందుతారు. రాజకీయ వర్గాల ప్రతిష్ట బాగుంటుంది. వాణిజ్యపరమైన అవకాశాలు పొందుతారు. అల్పులతో విరోధం ఉంటుంది.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ప్రారంభించిన పనులు సానుకూలం కాగలవు. వృత్తి, వాణిజ్యపరమైన లాభాలుంటాయి. ఆదాయం పెరుగుదలకు కొత్త పనులు, జీవనమార్గాలు ప్రారంభిస్తారు. శుభకార్య నిర్ణయాలు చేస్తారు. స్థిరాస్తుల క్రయవిక్రయ నిర్ణయాలు జరుగగలవు. ఉద్యోగులకు బాగుంటుంది. సమాజంలో గుర్తింపు గౌరవాలు, రాజకీయ ప్రాబల్యం పెంచుకొనడం జరుగుతుంది. ఇతరులతో విభేదాలు సర్దుబాటు కాగలవు.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

విలువైన వస్తువులు కొంటారు. అన్ని రంగాలలో పనులందు అనుకూలత కనిపిస్తుంది. ఆర్థిక పరిస్థితి బాగుండి ఆదాయం పెరుగుతుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. ఆర్థిక రూపంలో, మాట సహాయ రూపంలో ఇతరులకు తోడ్పడతారు. పెట్టుబడి, వాణిజ్య విస్తరణ ప్రయత్నాలు జరుగుతాయి. కాకుంటే అనుమానాలు, మనస్తిమితం లేకపోవడం అప్పుడప్పుడు ఉంటుంది. ఇతరుల పనుల మీద ప్రయాణాలు తప్పవు. విద్యార్థులకు మంచి కృషి ఉంటుంది. ఆహ్వానాలు అందుకుంటారు.



మకరం

(ఉత్తరాషాఢ2,3,4పాదాలు, శ్రవణ, ధనిష్ట 1,2పాదాలు)

ఆర్థిక వ్యవహారాలు, రాబడి బాగుంటుంది. కాని దుబారా ఖర్చులుండవచ్చును. అనుకున్న పనులు కొన్ని వాయిదా పడవచ్చు. రుణాల సంబంధమైన పత్తిడి పెరుగుతుంది. ఉద్యోగులు పై అధికారులతో జాగ్రత్తగా మెలగాలి. కాని ప్రమాదమేమీ లేదు. రాజకీయంగా మంచి ప్రాబల్యం, తోడుగా పోటీ ఉంటుంది. ఆరోగ్యం కూడా పరిగా ఉండదు. శుభకార్య ప్రయత్నాలు చేయగలరు. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. విద్యార్థులు ఇంకా కృషి పెంచాలి.



కుంభం

(ధనిష్ట 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

శ్రమకు తగిన ఫలితం పొందలేరు. పనులందు ఆటంకాలు ఉండివా సాధించుకొనిపస్తారు. ఆర్థికస్థితి పరవాలేదు. అవసరాలకు పనరులు సమకూరి పనులు జరిగిపోతాయి. బంధుమిత్రుల అనారోగ్య వార్తలు వింటారు. శుభకార్య నిర్ణయాలకై కృషి చేస్తారు.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఖర్చుల పెరుగుదల ఉంటుంది. కాబట్టి జాగ్రత్తపడాలి. వృత్తి, వ్యాపార, పారిశ్రామిక రంగాలలో ఆదాయం తృప్తికరంగా ఉంటుంది. అప్పులు ఆశించేవారికి మంచి అవకాశం, స్థిరాస్తులపై ఆదాయం, వాణిజ్య విస్తరణావకాశాలు పొందడం, శుభకార్య ప్రయత్నాలకు సహకరించడం చేస్తారు. ఉద్యోగులకు అధికార వర్గం నుంచి మంచి సహకారం లభిస్తుంది. ఆరోగ్యలోపం ఉంటుంది. బంధువులకు, ఆత్మీయులకు అనారోగ్య బాధ ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది. అనుకోని ప్రయాణాలు, రాజకీయ పలుకుబడి వృద్ధి కావడం జరుగుతుంది.

జనవాణి

3వ పేజీ కొరవ

వ్యవహారంలో మనమే రోజుకోమాట

మాట్లాడడం వల్ల పాకిస్తాన్‌తో మనకు సంభాషణల విషయంలో నిర్దిష్టమైన అభిప్రాయం ఏదీ లేనట్లుగా తోస్తుంది. చర్చలకు ఇది సమయం కాదనుకొంటే దాన్ని కుండబద్దలు కొట్టినట్లు చెప్పేయడమే మంచిది.

నెల్లూరు *నీ.ఎబినైజర్*

పెన్నా బ్రిడ్జిపై రోడ్డుపై పగుళ్లు!

ఐదవ నెంబరు జాతీయ రహదారిపై పెన్నాబ్రిడ్జికి ఎంతో ప్రాముఖ్యత వుంది. నిత్యం వేలాది వాహనాలు ఈ బ్రిడ్జి మీదుగా వెళ్తుంటాయి. అంత ప్రాముఖ్యత గల ఈ బ్రిడ్జిపై రోడ్డు ఈ మధ్య కురిసిన వర్షాలకు బాగా దెబ్బతినిపోయింది. రోడ్డు మధ్య, జాయింట్ల వద్ద పెద్ద పెద్ద గుంటలు పడిపోయాయి. ఫుట్‌పాత్ కూడా బాగా దెబ్బతినింది. కాని దీని మరమ్మత్తులు సైతం అధికారులు తూతూ మంత్రంగా చేశారు. ప్రాముఖ్యత కల్గిన ఈ బ్రిడ్జి గూర్చి ఎవరూ పట్టించుకోక పోవడం దారుణం.

బుచ్చి *ఎం.శ్యామసుందర్*

చదువా? దాకిరా?

ముఖ్యమంత్రి చంద్రబాబు కాయుడు చెప్పేదికటి; చేసేదికటి. గత జన్మభూమి గ్రామసభల్లో ఆయన గ్రామాలకు వెళ్లి పిల్లలను పిలిచి వారి చదువులను గూర్చి వాకబు చేశారు. వాళ్లు పనులకు వెళ్తున్నామని చెప్పేసరికి, వారి పెద్ద వాళ్లను పిలిచి మందలించారు. వెంటనే ఈ పిల్లల్ని ఆశ్రమ పాఠశాలల్లో నేర్పించమని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. కాని చదువు మానడానికి అసలు కారణాలు అన్వేషించి వారి బతుకుల్లో వెలుగులు నింపేపనిని గూర్చి పట్టించుకోలేదు. చంద్రబాబుకు ప్రచారం మీద ఉండే శ్రద్ధ సమస్య పరిష్కారం మీద వుండదు.

గంగవరం *జి.రామకృష్ణప్రసాద్*

బాలాజీనగర్ సిమెంటు రోడ్డు

బాలాజీనగర్‌లో సిమెంటు రోడ్డు ఇంకో రెండు ఫర్లాంగులు మెయిన్ రోడ్డులోకి పొడిగిస్తున్నారు. ఈ పని మంచిదే. కాని ఈ రోడ్డుకు ఇరుప్రక్కల ఆక్రమణలు చాలా వున్నాయి. వీరికి పునరావాసం చూపి రోడ్డు వెడల్పు చేస్తే బాగుంటుంది. ఈ విషయంలో రెవిన్యూ, మునిసిపల్ అధికారులు తగిన శ్రద్ధ తీసుకొంటే, చేసిన పనికి సార్థకత వుంటుంది.

నెల్లూరు *టి.వి.నారాయణ*

స్వాములు,మంత్రగాళ్లను నమ్మితే మోసపోతారు

దొంగస్వాములు, మంత్రగాళ్లను నమ్మి ప్రజలు నిలువెల్లా నష్టపోతున్నారు. జిల్లాలో రెండేళ్ల క్రితం ప్రేమానంద స్వామి ఎందరో సంపన్నుల భార్యలను లోబర్చు కోవడంతో పాటు, ఓ యువతిని దారుణంగా వంచించాడు. కాని పలువురు పెద్దలు ఇతడ్ని రక్షించడం వల్ల హాయిగా బయటపడిపోయాడు. జనవరి రెండవ వారంలో హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో ఒక దొంగ స్వామి సంధ్యారాణి అనే మహిళ మానాన్ని దోచుకున్నాడు. కాని మహిళను అన్యాయం చేసిన స్వామిపై కేసు నమోదు చేయను పోలీసులు మీన మేషాలు లెక్క బెడుతున్నారు. నెల్లూరు డ్రైవర్స్ కాలనీలో ఈ వారంలో దయ్యాన్ని పోగొడతానని ఓ మంత్రగాడు ఒక బాలికను చెరిచాడు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సంఘటనలు పునరావృత మైపోతున్నా స్వాములు, మంత్రగాళ్లను ప్రజలు నమ్ముతూనే వున్నారు. రోదసికి రాకెట్లు వెళ్తున్న జిల్లాలో నివసిస్తున్నా ఇంకా మూఢ విశ్వాసాలను అనుసరించడం ఘోరం.

కొడవలూరు *కావలి వెంచలయ్య*

50 ఏళ్లక్రితం

5వ పేజీ కొరవ

పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ అనంతశయనం అయ్యంగారు గొబ్బెక్కారు.

పల్లెటూళ్లు దొంగతనానికి కానుక

వెంకటగిరి డాక్టరు రామచంద్రారెడ్డి గారి ఇంట్లో, 2తేది మిట్ట మధ్యాహ్నం ఒక గర్భిణీ స్త్రీ, రెండు వెండి పళ్లెములు దొంగిలించుకొని పోతుండగా, ఎదురుపడ్డ ఒక వ్యక్తి అనుమానంతో ఆమెను ప్రశ్నించి, విషయం తెలుసుకొని, డాక్టరు దగ్గరకు తీసుకపోగా, 'పిచ్చిదానా! నీకు దొంగతనం ఎట్లా చెయ్యాల్సింది గూడా చేతగాదు' అని అంటూ పళ్లాలు తసుకొని అయిదు రూపాయలు బహుమతి ఇచ్చి పంపాడు. అసవాజంగా వున్న ఈ సంఘటన చూచి అందరూ నివ్వెర పోయారు.

నెల్లూరు మున్సిపాలిటీ

పన్నులు: ఈ సంవత్సరం రివిజనల్ అథారిటిను పెంచిన పన్నుల గోల విపరీతంగా వున్నది. ఈ సమయానికి ఇది ప్రాప్తించటం వల్ల కాంగ్రెసు మీద దుష్టచారానికి కూడా ఇది వుపకరించింది. ఏది యెట్లున్నా మనం చేయవలసిన విద్యుక్తం చేయక తప్పదు గదా? రేటు పేయర్స్ సంఘం వారు ఒక కమిటీని వేసి ఛేర్మన్‌తో సంప్రదించి ఈ కథను సమరసంగా పరిష్కరింతురు గాక!

కమిషనర్ గారు గూడా ఛేర్మన్‌తో పాటు ప్రజాసేవకుడను కొంటే చాలా బాగుంటుంది.

మోసగాడు

'నెప్రూ ఫర్నిచర్, ఫ్యాన్సీ అండ్ క్లాత్ కంపెనీ రాజమండ్రి' అనే పేరుతో దీని ఏజంటునని చెప్పుకొంటూ, జి.సుబ్బారావు అనే పేరుతో వ్యవహరించే వ్యక్తి నెల్లూరు, కోవూరు తాలూకాలలో సంచరిస్తూ, గుడ్డలు వగైరాలకు ఆర్డర్లు తీసుకొని, కొంత అడ్వాన్సులూ తీసుకొని యెందరినో మోసం చేస్తున్నాడు.

నెల్లూరు తాలూకా ముంగలదొరువు అగ్రహారం కరణం పాటూరు పెంచల నరసింహయ్య గారి వద్ద గొర్రె మార్కు పాప్యులైను, గుడ్డకు ఆర్డరు తీసుకొని 8రూ. అడ్వాన్సు గూడ తే13.6.51దిన పుచ్చుకొని రశీదు యిచ్చినాడు. ఇప్పటికి అంతులేదు. ఈ విధంగా ఇతరులెవరైనా మోసపోతారేమో జాగ్రత్త! పోలీసు వారు దీని విషయం చర్య పుచ్చుకుందురుగాక!

- చిమ్మచీకటి

నెల్లూరుసంగతులు

4వ పేజీ తొరవ

పద్దే నిలిపి ప్రయాణికులను ఎక్కించుకొంటున్నారంటే వీరి ధైర్యాన్ని అర్థం చేసుకోవచ్చు. నిబంధనల ప్రకారం ఆర్టీసి బస్టాండును కెంద్రం కిలోమీటర్ల పరిధిలో ప్రైవేటు హైటెక్ బస్సులు నిలపకూడదు. అలా చేసిన వారిపై కేసులు పెట్టి, బస్సులను సీజ్ చేసే అధికారం ఆర్టీసి తోపాటు ఆర్టీవి అధికారులకు కూడా వుంది. అయినా వీరి వద్ద నెలసరి మామూళ్లు తీసుకొని వీరు పట్టి పట్టనట్లున్నారు. నెల్లూరు ఆర్టీసి డిపో నుంచి హైదరాబాదుకు ఏడు, బెంగుళూరుకు మూడు బస్సులు నడుస్తుంటే, ప్రైవేట్ హైటెక్ బస్సులు మాత్రం 15 నడుస్తున్నాయి. వీటికి టూరిస్ట్ సర్వీసుగా పర్మిట్లు తీసుకొని రూట్‌మీద నడిపేస్తున్న విషయం బహిరంగ సత్యమైనా పట్టించుకొనే అధికారులు లేరు. ఆర్టీసి ఉన్నతాధికారులకు పెద్ద మొత్తంలో జీతం తీసుకోవడం మినహా తమ సంస్థకు నష్టం తెస్తున్న ఈ బస్సుల గూర్చి పట్టించుకొనే తీరిక లేదు. ఆర్టీవి అధికారులకు లంచాలిస్తే ఏ విషయాలు పట్టించుకోరు. మొత్తం మీద ప్రైవేట్ హైటెక్ బస్సుల స్పీడ్‌కు నెల్లూరు ఆర్టీసి చతికిలపడింది.

ఆధునిక కబేళా పూర్తయ్యేదెన్నడు?

నెల్లూరు డైకస్‌రోడ్డులో నిర్మింప తలపెట్టిన ఆధునిక కబేళాకు ఆరంభం నుంచే ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ కబేళాను మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి మంజూరు చేయించారు. రమేష్‌రెడ్డి ఎమ్మెల్యేగా వుండగా, 1996 సంవత్సరం మార్చి 10తేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఆధునిక కబేళా పనుల ప్రారంభానికిశంఖుస్థాపన చేశారు. మూడు కోట్ల యాభైలక్షల రూపాయల వ్యయంతో నిర్మింపతల పెట్టిన ఈ కబేళాలో అత్యాధునిక సౌకర్యాలన్నీ వుంటాయి. కోల్డ్ స్టోరేజి, శుభ్రంగా ఉండే ఆధునిక వధశాలతో పాటు వ్యర్థాలన్నీ క్షణంలో బూడిదయ్యే ఎలక్ట్రానిక్ పరికరాలు సైతం ఏర్పర్చాలన్న ప్రతిపాదనలు తయారు చేశారు. కబేళా చుట్టూ నిర్మించ తలపెట్టిన పాపింగ్ కాంపౌండ్‌లో 50 అంగళ్లు పెట్టేందుకు సైతం పనులు మొదలెట్టారు. కాంట్రాక్టర్‌గా పనిచేసిన అప్పటి ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి బావమరిది 14లక్షల పని చేసి 20లక్షలకుపైగా బిల్లులు తీసుకొని సరిపెట్టుకొన్నారు. ఆధునిక కబేళా నిర్వహణకు మునిసిపల్ ఎ.ఇ. అన్వర్‌బాషను కేరళకు పంపి ప్రత్యేక శిక్షణ కూడా ఇప్పించారు. కాని పశుసంవర్ధక శాఖ, మునిసిపాలిటీకి తానివ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయక పోవడంతో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. ఆధునిక కబేళా ప్రతిపాదిత స్థలం ప్రక్కనే వున్న పాత మార్కెట్‌లో పరిస్థితులు పరమ చండాలంగా వున్నాయి. చేపలు, మాంసం అపరిశుభ్ర వాతావరణంలో అమ్ముతున్నారు. వ్యర్థాలు అక్కడే గుట్టలుగా పోస్తుండడంతో ముక్కులు మూసుకొని ఇక్కడ కొనుగోళ్లు చేయాలి. ప్రజల ముందే పొట్టేళ్లు, మేకలు వధిస్తుండడంతో కాసింత బలహీనులు ఈ దృశ్యాలు చూడలేక పోతున్నారు.

సర్కార్ జీతం

4వ పేజీ తొరవ

వరం సేతురామిరెడ్డి గ్రంథావిష్కరణ సభ తార్కాణం. సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన ఈ సభకు టౌన్‌హాల్ పట్టనంతగా సేతురామిరెడ్డి అభిమానులు తరలి వచ్చారు. వచ్చిన వారంతా సభ పూర్తయ్యే వరకు కదలలేదు. వచ్చిన వాళ్లలో నగం మంది సేతురామిరెడ్డికి సన్మానం చేయను సిద్ధమయ్యే సరికి ముఖ్యఅతిథి నేదురుమల్లి జనార్ధనరెడ్డి అరగంట వేచి వుండి మాట్లాడాల్సి వచ్చింది. ఈ సభకు సైతం సేతురామిరెడ్డి పాతపంచెతో, తన డొక్కు సైకిల్‌పై వచ్చి అందర్నీ ఆశ్చర్యపరిచారు. సభకు న్యాయవాది అనంతరామయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. యదార్థవాది లోకవిరోధి; సేతురామిరెడ్డి తనకు 40ఏళ్ల నుంచి మంచి మిత్రుడైనా తనను కూడా పలుమార్లు విమర్శించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే వివేకానందరెడ్డి మాట్లాడుతూ నాయకులు పదవుల కోసం ప్రజాసేవలో వుంటారు. నేను అలాంటి వాడినే. కాని సేతురామిరెడ్డి పొరపాటున కూడా అధికారంలో వుండేవారి గడప తొక్కడు. తాను మునిసిపల్ వైస్ ఛేర్మన్‌గా సేతురామిరెడ్డి ప్రతిపక్షంలో పనిచేసినప్పుడు ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకొన్నట్లు చెప్పారు. రామచంద్రారెడ్డి హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ జెట్టి శేషారెడ్డి మాట్లాడుతూ ప్రతిఫలం ఆశించకుండా పనిచేసే ప్రజాసేవకుడు సేతురామిరెడ్డి; ఆయన చేతులెత్తి నమస్కరించతగ్గ వ్యక్తన్నారు. శాంతా బయోటెక్నిక్స్ సర్వాధినేత కె.వి.వరప్రసాదరెడ్డి మాట్లాడుతూ సేతురామిరెడ్డి గారి దగ్గర 20ఏళ్లు పెరిగాను. ఆయన నాకు అన్నదానం, విద్యాదానం చేశారు. ఆయన ఆదర్శాలు మాత్రం అలవర్చుకోలేక తన లగేజి మోసుకొని వెళ్లిపోయినట్లు చెప్పారు. ఆయన నేర్పిన క్రమశిక్షణే తనను ఇంతవాడ్ని చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ సేతురామిరెడ్డి నిస్వార్థ సేవకు ప్రతిరూపమన్నారు. ఎన్నో విషయాలపై నిర్మొహమాటంగా మాట్లాడే వాడు. రైతుల సమస్యల పట్ల ఆయనకు ప్రత్యేక శ్రద్ధ. కాని త్వరలోపంటలకు గిట్టుబాటు ధరల్లేక భార్యల మంగళ సూత్రాలు, కిడ్నీలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొని వుందన్నారు. రైతు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే ఒక పుద్యమం త్వరలో ప్రారంభమవుతుందని జనార్ధన్‌రెడ్డి జోస్యం చెప్పారు. సభ ప్రారంభంలో గండవరం సేతురామిరెడ్డి జీవితంలో 'ప్రధాన ఘట్టాలు' పుస్తకాన్ని జనార్ధనరెడ్డి ఆవిష్కరించారు. తనకు జరిగిన సత్కారానికి సేతురామిరెడ్డి కృతజ్ఞతలు చెబుతూ రైతాంగ సమస్యలు, సాంఘిక దురాచారాలు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడే వారికి తన సహకారం ఎల్లప్పుడూ వుంటుందన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, ఆచార్య పిసి.రెడ్డి, గునుపాటి రామచంద్రయ్య, తిక్కవరపు సుకుమారిరెడ్డి, ముక్కంటి రాజా తదితరులు సభలో మాట్లాడారు.

చిత్రసమీక్ష

9వ పేజీ తొరవ

రాజేష్ దివ్యను చూస్తే ప్రమాదమని, దివ్య ఫలానా చోట వుందని చెప్పి రాజేష్‌ను పంపేస్తాడు నరసింహం. దివ్య కోసం రాజేష్ వెళ్లిన ఇల్లు ఒక వేశ్యది. అక్కడ పోలీసుల తనిఖీలు, రాజేష్‌కు దెబ్బలు. చివరన దివ్య, నరసింహం, గజలా, రాజాల వివాహాలతో కథ సుఖాంతమవుతుంది.

కథలో కొంత కొత్త దనం వుంది. కథనంలో మంచి వూపు వుంది. హాస్యభరితంగా సినిమా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటుంది. మరుధూరి రాజా మాటల్లోను.హాస్యధోరణి దొర్లింది.

శ్రీకాంత్, కొత్త నటుడు రాజా పాత్రోచితంగా నటించారు. శృతిరాజ్, గజలా సరదాగా నటించారు. వారి అందంతో ఆనందపరిచారు. 'వీలు చూసి వేళ చూసి వాలిపోరా అందగాడా' అని పాడుతూ చికాకుపడే అబ్బాయి వెంటపడే అమ్మాయిగా చిన్న పాత్రలో ఆశాసైనీ శృంగారం పంచింది. దివ్య, గజలాల తండ్రిగా జయప్రకాష్‌రెడ్డి నటనలో మంచి గుర్తింపు చూపాడు. సిరివెన్నెల వ్రాసిన పాటల్లో 'తన చిరునామా అడిగితే ప్రేమ నినుచూపెడుతూ వుందె ఓ చినదానా' పాట వినతగింది. విద్యాసాగర్ సంగీతం సృజనాత్మక దారిలో సాగింది.

సినిమా

9వ పేజీ తొరవ

ఈ చిత్ర దర్శకుడు ఎలా ఈ చిత్రాన్ని తీశాడా అని అందరు తలలు గోక్కుంటున్నారు. ఈ చిత్రం విడుదలైతే తప్ప అసలు విషయం బయటపడదు.

తోలుతీస్తా

9వ పేజీ తొరవ

మాట్లాడారు. పాపిరెడ్డి వున్నది, వున్నట్లు నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. ఆయన పదవుల కోసం ఏనాడూ పాకులాడలేదని, పదవులే ఆయనను కోరి వరించాయన్నారు. తండ్రి బెజవాడ రామచంద్రారెడ్డి పెద్ద భూస్వామ్య కుటుంబీకుడైన పాపిరెడ్డి దర్పాలు ఏనాడు ప్రదర్శించక సామాన్య జీవితం గడిపినట్లు చెప్పారు. ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కంభం విజయరామిరెడ్డి, పరసా రత్నం, స్వర్గీయ పాపిరెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు జె.కె.రెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి, మాజీ జడ్పీ ఛేర్మన్ డేగ నారసింహారెడ్డి, పాలడైయిరీ ఛేర్మన్ గోపాలకృష్ణయ్య చాదరి,



నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో రాష్ట్ర అటవీ శాఖమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు దంపతులు. ప్రక్కన సూళ్లూరుపేట ఎమ్మెల్యే పరసాలక్ష్మి, గూడూరు ఆర్డీవో సుబ్రహ్మణ్యంరెడ్డి వున్నారు.

సి.వి.శేషారెడ్డి, ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి తదితరులు సంతాప సభలో మాట్లాడారు. సభకు పెద్ద ఎత్తున పాపిరెడ్డి అభిమానులు హాజరయ్యారు.

ఘంటసాల ఆరాధనోత్సవం

అమర గాయకులు ఘంటసాల 27వ ఆరాధనోత్సవం 17తేది టౌన్ హాల్‌లో కేతా అంకులు మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో జరుగుతుంది. నెల్లూరీయుడు మంచి గాయకుడు పాటూరు శ్రీనివాసులు నేతృత్వంలో డి.మధుసూధన్ అండ్ పార్టీ, కోవూరు సుబ్రహ్మణ్యం, ఆకుతోట రమణయ్య, ఆనంద్ బృందాలు గతంలో ఘంటసాల పాడిన పాటలు పాడుతారు. ఈ సందర్భంగా సీనియర్ కళాకారులను సన్మానిస్తామని కేతా అంకులు మెమో రియల్ ట్రస్ట్ నిర్వాహకుడు సుబ్బారావు చెప్పారు.

వెంకటేశ్వరపురంలో ఉచిత వైద్య శిబిరం

టౌన్‌లోని ప్రముఖ గైనకాలజిస్ట్ పల్లంరెడ్డి యశోధర వెంకటేశ్వరపురంలో 3తేది ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 500 మందికిపైగా మహిళలకు తన స్వంత స్కానింగ్ మిషన్ తీసుకెళ్లి డాక్టర్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంచిపెట్టారు. శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూధన్‌సింగ్, మునిసిపల్ ఛేర్మన్ అనురాధ సందర్శించి డాక్టర్ యశోధర సేవా తత్పరతను ప్రసంశించారు. న్యూరోసర్జన్ పల్లంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆయన హాస్పిటల్ సిబ్బంది శిబిరం విజయవంతమయ్యేందుకు గట్టిగా శ్రమించారు.

స్వర్ణభారత్ ట్రస్ట్ కుటుంబ నియంత్రణ

సింహపురి వైద్య సేవా సమితి, స్వర్ణ భారత్ ట్రస్ట్ సంయుక్తంగా జయభారత్ హాస్పిటల్ ఏర్పాటు చేసిన ఉచితమెగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని కలెక్టర్ అనంతరాము 4తేది ప్రారంభించారు. స్వర్ణభారత్ ట్రస్ట్ సభ్యురాలు, కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కుమార్తె దీప జ్యోతి ప్రజ్వలన చేశారు. సింహపురి వైద్య సమితి ఛేర్మన్ పొన్నలూరి సీతారామిరెడ్డి, జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ మధుసూధన్‌సింగ్, బటన్ హోల్ సర్జన్ డాక్టర్ సాగర్‌తో పాటు డాక్టర్లు విజయలక్ష్మి, మున్వర్ సుల్తానా, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణ సభ

పంచ తంత్రంలో ప్రపంచ తంత్రం గ్రంథావిష్కరణ సభ 4తేది టౌన్‌హాల్‌లో జరిగింది. పక్క విజయవాడ గీతాంజలి కళాశాల ప్రిన్సిపల్ జంధ్యాల మహాశంకర్ మాట్లాడుతూ సాహిత్య రంగంలో నెల్లూరు ఎప్పటికీ మేటి అన్నారు. వేదం వెంకటరాయశాస్త్రి, దీపాల పిచ్చయ్య శాస్త్రి, మోచర్ల రామకృష్ణ కవి, దువ్వూరు రామిరెడ్డి, బెజవాడ గోపాలరెడ్డి, పోలూరు హనుమజ్జానికి రామశర్మల గూర్చి పద్య రూపంలో ప్రస్తుతించారు. గ్రంధకర్త సాహితీవేత్తలు రామకృష్ణ ప్రసాద్ ప్రయత్నాన్ని డాక్టర్ వసుంధర, కెఎస్ రామానుజాచార్యులు అభినందించారు. గ్రంథంలోని పద్యాలను రంగస్థల నటుడు పొన్నాల రామసుబ్బారెడ్డి ఆలపించగా, దీనిలో జ్యోతిష్య సాముద్రిక విశేషాలను చక్కిరాల శ్రీనివాసులు వివరించారు.

* * *

In the Hon'ble Court of IInd Additional District Judge at Visakhapatnam

O.S. No. 35/2001

Between :

M/s. Neelima Times, a registered partnership firm represented by its Managing Partner Sri Uppalapati Raja .. Plaintiff

And

(1) M/s. Vandana Business Systems, represented by its Managing Partner Sri Tikkavarapu Somasekhar Reddy;
(2) Sri Tikkavarapu Soma sekhar Reddy

... Defendants

TO : (1) M/s. Vandana Business Systems, represented by its Managing Partner Sri Tikkavarapu Somasekhar Reddy; (2) Sri Tikkavarapu Somasekhar Reddy, son of Siva Kota Reddy, aged 49 years, business, Managing Partner, M/s. Vandana Business Systems, Titan Show room, Door No. 15-245, Trunk Road, Nellore - 524 001

... Defendants

NOTICE

Whereas the plaintiff has filed the above suit against you for recovery of a sum of Rs.11,17,282-00 together with subsequent interest on Rs.6,53,156-00 at 24% per annum from the date of filing the suit till realisation, costs and other reliefs. You are hereby called upon to appear before the court on 4-3-2002 at 10-30 a.m. either in person or through an Advocate failing which the matter will be decided in your absence.

M. RAMDAS, Advocate
47-11-13, Dwarakanagar, Visakhapatnam

L.M.S. Alds. Vizag. Ph: 553973

జిల్లావార్తలు

5వ పేజీ తొరవ

తనేగింపుగా తప్పులు, వాయిద్యాలు, బాణాసంచా చప్పుళ్లు, కార్యకర్తల చిందులు, భారీగా వాహనాల కాన్వాయ్ ప్రజలను అబ్బుర పరిచింది. వచ్చిన వేలాది మంది కార్యకర్తలకు దంతులూరి భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా దంతులూరి మాట్లాడుతూ, అన్నీ విధాలుగా మెరుగుపడిన తుదయగిరి మార్కెటింగ్ కమిటీని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి నేతలు, రైతులు, కార్యకర్తలు తన మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ప్రతిజ్ఞ బూనారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి అధ్యక్షత వహించారు. మార్కెటింగ్ కమిటి ఉపాధ్యక్షుడుగా గాలిబోయిన లక్ష్మినరసయ్య సభ్యులుగా మల్లారెడ్డి, కొండారెడ్డి, జయమ్మ సుబ్బయ్య, మస్తాన్ పెంచలయ్య, వెంకటయ్య, సికిందర్, ఓబులరెడ్డి రామయ్యలు ప్రమాణ స్వీకారం చేశారు.

బుచ్చిలో వరుస దొంగతనాలు

బుచ్చిరెడ్డిపాళెంలో ఇటీవల వరుస దొంగతనాల వల్ల స్థానికులు భయ కంపితు లవుతున్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు అంటున్నారు. పదిహేను రోజుల క్రితం గ్రామ నడి బొడ్డున గల గిరిజాహాలు, పక్కనే వున్న సిగరెట్ బంకులో దొంగలుపడి కొన్ని సామాన్లు ఎత్తుకెళ్లారు. దాని తర్వాత మర్రిచెట్ల వద్దగల వినాయకుని గుడిలో దేవుని హుండి, పక్కనేగల స్టీలు సామాన్ల అంగట్లో దొంగతనం జరిగింది. దేవుని హుండీలో దాదాపు 20వేల దాకా డబ్బు దోచుకెళ్లారు.ఈ రెండు దొంగతనాలు ఎప్పుడూ రద్దీగా వుండే ప్రాంతంలో జరగడం విశేషం. ఆ తర్వాత ముంబాయిరోడ్డులో వరుసగా రెండు రాత్రులు ఆగకుండా రెండు సిగరెట్ బంకులను, ఒక వైన్ షాపును దోచుకున్నారు. ఈ దొంగతనాలను పాత నేరస్తులు చేస్తున్నారా అన్న సందేహం కల్గుతోంది. ఎందుకంటే గతంలో దూది గోపాల్ స్టీలు అంగడిలో కొంత నగదు దొంగతనం జరిగింది. ఆ తర్వాత అదే దొంగ గిరిజాహాలు ప్రాంతంలో గడ్డపార దాచిపెడుతుండగా స్థానికులు మాటు వేసి, అతనుదొంగ దొంగతనం చేసేటప్పుడు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారు. కానీ అప్పటి ఎస్‌ఐ బాలకృష్ణంరాజు కక్కుర్తిపడి దొంగ దగ్గర కొంత పాపపు సొమ్మును తీసుకొని వదిలేయడంతో అతనే మళ్లీ ఈ దొంగతనాలకు పాల్పడుతున్నాడనేది స్థానికుల అనుమానం. అప్పట్లో పోలీసుల చేతకాని తనం వల్ల నేటి దొంగతనాలకు పోలీసులే బాధ్యత వహించాలని ప్రజలు విమర్శిస్తున్నారు. దొంగతనాలను అర్థంకోలేని పోలీసులు మాత్రం సిబ్బంది లేకపోవడం సాకుగా చూపిస్తున్నారు. ఎస్పీ ఈ విషయాన్ని పరిశీలించాల్సి వుంది.

అత్యాచారానికి గురైన మహిళకు 50వేలు!

సపలాకులతోటలో ఇటీవల అత్యాచారానికి గురైన దళిత మహిళ కొకిపమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయంలో 50వేల రూపాయల చెక్కును మంత్రి సోమిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, నెల్లూరు ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ఇందుకూరుపేట ఎమ్మార్వో, ఎమ్పీఓలు పాల్గొన్నారు.

వెంకటగిరి చేనేత కష్టాలకు కారణం

వెంకటగిరి మండలం మనుబోలు పేట గ్రామంలో 3తేది ఏర్పాటు చేసిన చేనేత వర్క్‌షాపును విజయవాడ వీవర్స్ సెంటర్ డిప్యూటి డైరక్టర్ పి. పాపారావు ప్రారంభించి మాట్లాడారు. వరుసగా నాలుగేళ్లుగా వెంకటగిరికి చెందిన చేనేత కార్మికులకే చేనేత చీరల తయారీలో దేశ స్థాయిలో రాష్ట్రపతి అవార్డు వస్తుంది. ఇటువంటి ఘనత కల్గిన వెంకటగిరి వస్త్రాలకు గిరాకీ లేకపోవడం విచారకరమన్నారు. కేవలం వాసికరం జరీ వినియోగం వల్లే ఇక్కడి చేనేత పరిశ్రమ కష్టాల్లో పడిందన్నారు. 120 నెంబరు నూలు నుంచి 100 నెంబర్ నూలుకు దిగజారి పోయి ఆ నూలుతో వస్త్రాలను తయారు చేయడం క్వాలిటి జరీ స్థానంలో 'టెస్టెడ్' జరీ వినియోగించి ముతక రంగాలు తయారు చేయడం వల్ల పరిశ్రమ దెబ్బతినిందని విశ్లేషించారు. ఇక్కడి కార్మికుల్లో కళా నైపుణ్యం వుంది. ఇప్పుడు తయారు చేస్తున్న జరీ చీరలలో కెమికల్స్‌తో కూడిన రంగు అద్దకం నూలును ఉపయోగించడం వల్ల విదేశాలలో చేనేత చీరలు కట్టుకున్న వారికి చర్మవ్యాధులు రావడం వల్ల కోట్ల రూపాయల చీరలు స్వదేశానికి తిరిగి వచ్చేశాయి. అందువల్ల అటువంటి రసాయనాలకు స్వస్తి చెప్పి వెజిటబుల్ కలర్స్‌తో రంగు అద్దకం చేసే నూలును వస్త్ర తయారీలో ఉపయోగించాలని వీవర్స్ మాస్టర్స్ అటువైపుగా ఉత్పత్తులను తయారు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకం కింద చేనేత సొసైటీలకు కంప్యూటర్ల కోసం ఐదు లక్షల వరకు ఆర్థిక సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ విషయంలో జిల్లాలోని చేనేత సొసైటీలు అంత ఉత్సాహకరంగా పని చేయడం లేదన్నారు. ఈ సభలో పలువురు చేనేత కార్మికులు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చేనేత పథకాలు కార్మికులకు ప్రయోజనం కల్గించడం లేదన్నారు. ఈ పథకాల రూపకల్పనలో లోపాలున్నా యని చెబుతూ వీటిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సవరించాలని కోరారు.


ఇందుకూరుపేటలో సిఐటియు ధర్నా

ఇందుకూరుపేట ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికుల ఉద్యోగ భద్రత, గ్రామ సేవకుల వ్యవస్థ రద్దుపై జీవో జారీ, వివిధ రంగాలలో పనిచేసే వర్కింగ్ వుమెన్ సిబ్బంది, ఉద్యోగుల డిఏ సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విరసిస్తూ ఈ ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు నాయకులు ఇందుకూరుపేట ఎమ్మార్వోకు విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు షేక్ ఖాదర్‌బాషా, వి.వెంకయ్య, సిపిఎం నాయకులు జాలాది వెంకటయ్య, కె.సుధాకర్‌రావు, డివిజన్ కార్యదర్శి వెంకయ్య, డి.శ్రీనివాసులురెడ్డి, జిల్లా చేనేత కార్మిక నాయకులు ఎం.బ్రహ్మయ్య, ఇ.శివరామయ్యలు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి

మీరు దూరమైనా మీ జ్ఞాపకాలు మా వెన్నంటే వున్నాయి.
మీ ఉన్నతాశయాలే మమ్ము ముందుకు నడిపిస్తున్నాయి.

మహితాత్ములు, పూజ్యులు



కీ॥శే॥ మన్నెమేల రమణారెడ్డి గారు

(లేబూరు గ్రామం, నెల్లూరుజిల్లా)

స్వర్గస్తులై 16-02-2002 నాటికి ఏడాది గడుస్తున్న సందర్భంగా ఆ మహానీయుని
దివ్య స్మృతికి అంజలి ఘటిస్తూ....

మన్నెమేల సుందరరామిరెడ్డి -తమ్ముడు

కుమారులు	-	కోడళ్ళు
మన్నెమేల గోపాలరెడ్డి	-	కామాక్షమ్మ
మన్నెమేల కోదండరామిరెడ్డి	-	అరుణమ్మ
మన్నెమేల కోటారెడ్డి	-	హైమావతమ్మ
మన్నెమేల చంద్రశేఖర్‌రెడ్డి	-	శైలజ

కుమార్తెలు	-	అల్లుళ్ళు
పామూరు హైమావతమ్మ	-	వెంకురెడ్డి
దువ్వూరు రాజేశ్వరమ్మ	-	భక్తవత్సలరెడ్డి

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.